విలేకరులు కావలెను
నవ భారత్ జాతీయ తెలుగు దినపత్రిక గత 14 సం॥లుగా పాఠకుల ఆదరాభిమానాలు పొందుతూ అంచెలంచెలుగా ఎదిగి దినదినాభివృద్ధి చెందుతూ 15వ సం॥లో అడుగు పెట్టి, ప్రతిరోజూ కొన్ని లక్షల మంది వీక్షిస్తున్న నవ భారత్ జాతీయ తెలుగు దినపత్రికలో తెలంగాణ వ్యాప్తంగా జిల్లా కేంద్రాల్లో జిల్లా రిపోర్టర్లుగా పనిచేయుటకు అనుభవజ్ఞులైన విలేకరులు కావలెను.
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
కొత్త వారికి కూడా అవకాశం కల్పించబడును.
ఆసక్తి కలవారు సంప్రదించగలరు
జి. వెంకటేశ్వర్లు నవ భారత్ కో-ఆర్డినేటర్ సెల్: 9849 128 915

NAVA BHARATH Telugu Daily
RNI No.APTEL/2009/28704
# నవభారత్
జాతీయ తెలుగు దినపత్రిక

Click Here
E - PAPER

ఆదివారం | 18 -5 - 2025 | హైదరాబాద్ | అల్లంనేని శేషగిరిరావు | సంపుటి: 18 | సంచిక: 210 | పేజీలు : 12 | వెల : 4/-

## మహిళా సంఘాలకు ప్రోత్సాహం





**నవభారత్, హైదరాబాద్, మే 17**

దేశాన్ని గెలిపించిన శక్తి .. మహిళలదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇండియా, చైనా యుద్ధం జరిగినపుడు, 1971లో పాకిస్థాన్‌తో యుద్ధం జరిగిన సమయంలోనూ ఇందిరమ్మ మహిళా శక్తిని ప్రపంచానికి చాటారని గుర్తుచేశారు. ఇవాళ(శనివారం) జూబ్లీహిల్స్? జేఆర్?సీ కన్వెన్షన్‌లో వి హబ్ (%ఔజు ఎబఎ%) విమెన్? యాక్సిలరేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమం ఆవరణలో స్వయం సహాయక సంఘాల మహిళల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. మహిళా శక్తిని కాంగ్రెస్ ఎప్పుడూ తక్కువ అంచనా వేయలేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు.

దేశానికి మహిళలు ఆదర్శం%ౌ% మహిళా శక్తి దేశానికి అండ అని నిరూపించినా ఘనత కాంగ్రెస్‌దని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా శక్తికి చేయూతనిచ్చే చాలా కార్యక్రమాలు నిర్వహిస్తోందని తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో తమ ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించి మహిళలకు ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీ నజరానా అందించారని

మిగతా 2లో..

### హైదరాబాద్ పోలీసులకు
## అరుదైన గౌరవం
### అభినందించిన సీఎం రేవంత్ రెడ్డి!

**నవభారత్, హైదరాబాద్, మే 17**

మాదక ద్రవ్యాల నియంత్రణలో 138 దేశాలతో పోటీ పడి తెలంగాణ పోలీసు ప్రపంచంలోనే నంబర్ వన్ స్థానాన్ని సాధించడం గర్వకారణంగా ఉందని సీఎం రేవంత్ రేవంత్ రెడ్డి అన్నారు. ఎక్సలెన్స్ ఇన్ యాంటీ నార్కొటిక్స్' కేటగిరీలో మొదటి బహుమతిని అందుకున్న సందర్భంగా హైదరాబాద్ సిటీ

మిగతా 2లో..



## జయహొ ఆపరేషన్ సింధూర్

### -ట్యాంక్‌బండ్‌పై తిరంగా ర్యాలీ.. -పాల్గొన్న కిషన్‌రెడ్డి, వెంకయ్యనాయుడు

**నవభారత్, హైదరాబాద్, మే 17**

ఆపరేషన్ సింధూర్ విజయాన్ని పురస్కరించుకుని, మన సైనికులకు సంఘీభావంగా హైదరాబాద్ ట్యాంక్‌బండ్ రోడ్డులో తిరంగా ర్యాలీ నిర్వహించారు. సిటిజన్స్ ఫర్ నేషనల్ సెక్యూరిటీ ఫోరం ఆధ్వర్యంలో ఈ ర్యాలీ జరిగింది. ట్యాంక్‌బండ్ అంబేద్కర్ విగ్రహం దగ్గర నుంచి సచివాలయం జంక్షన్ మీదుగా సైనిక ట్యాంక్ వరకు ర్యాలీ కొనసాగింది. ర్యాలీలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, బీజేపీ ఎంపీలు డీకే అరుణ, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి, బీజేపీ యువమోర్చా, మహిళా మోర్చా, కిసాన్ మోర్చా కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ ర్యాలీకి విద్యార్థులు, యువత భారీగా తరలివచ్చారు.

మిగతా 2లో..




## త్వరలో మంత్రివర్గ విస్తరణ

### ఈ నెలాఖరున లేదా జూన్ తొలివారంలో.. 26 లేదా 27న పీసీసీ కార్యవర్గం ఖరారు సోషల్ మీడియాలో అసత్య ప్రచారాల కట్టడికి చట్టంపై కసరత్తు : మహేశ్‌గౌడ్

**నవభారత్, హైదరాబాద్, మే 17**

రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ ఈనెలాఖరులో లేదా జూన్ మొదటి వారంలో ఉండే అవకాశం ఉందని టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బొమ్మ మహేషకుమార్‌గౌడ్ అన్నారు. నిజామాబాద్‌లోని ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో శనివారం విలేకరులతో ఆయన చిట్‌చాట్ చేశారు. రాష్ట్రంలో వివిధ సమీకరణాల వల్లే మంత్రివర్గ విస్తరణ జాప్యం అవుతోందన్నారు. రాష్ట్ర పీసీసీ కార్యవర్గం ఈనెల 26 లేదా 27న ఖరారు అయ్యే అవకాశం ఉందని తెలిపారు. అన్ని అంశాలను పరిశీలించి పార్టీ కోసం పనిచేసిన వారికి, సామాజిక సమీకరణాలకు అనుగుణంగా అందరికీ అవకాశాలు కల్పిస్తామని పేర్కొన్నారు. సీఎం, మంత్రులు, పార్టీ సీనియర్ నేతలంతా కలిసే పని చేస్తున్నారని, ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీలను తీర్చడమే లక్ష్యంగా తాము ముందుకు వెళ్తున్నామని చెప్పారు.



మిగతా 2లో..

### ముంబైలో
## హై అలెర్ట్
### విమానాశ్రయం, తాజ్ హోటల్‌కు బాంబు బెదిరింపులు.. అణువణువున గాలిస్తోన్న భద్రతాదళాలు





2లో..

## ఆ కేసులో మంత్రి శ్రీధర్ బాబుకు ఊరట



2లో..

## మానవళికి ముప్పుగా మారిన పాక్..

### నిప్పులు చెరిగిన ఒవైసీ

**నవభారత్, న్యూఢిల్లీ, మే 17**

పాకిస్తాన్ నిరంతరం ఉగ్రవాదానికి చేయూతనిస్తూ మానవాళికే ముప్పుగా పరిణమించిందని ఏఐఎంఐఎం చీఫ్, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ మండిపడ్డారు. పహల్గాం ఉగ్రదాడి అనంతరం 'ఆపరేషన్ సిందూర్' పేరుతో భారత్ కౌంటర్ ఆపరేషన్ నిర్వహించిన నేపథ్యంలో పీటీఐకి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో పాకిస్తాన్ వైఖరిని ఒవైసీ తీవ్రంగా ఎండగట్టారు. పాకిస్తాన్ స్పాన్సర్డ్ టెర్రరిస్టులు చాలాకాలంగా అమాయక ప్రజలను ఊచకోత కోస్తుండటాన్ని ప్రపంచం ముందు ఎండగట్టాలని ఒవైసీ అన్నారు. "పాకిస్తాన్ పెంచిపోషిస్తున్న ఉగ్రవాద బాధిత దేశాల్లో భారత్ కూడా ఉంది. పాకిస్తాన్ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ జియా-ఉల్-హక్ సమయం నుంచే ఇది మొదలైంది. ఈ విషయాన్ని ప్రపంచ దేశాలకు మనం తెలియచెప్పాలి. కాందహార్ విమానం హైజాక్, 26/11 ముంబై ఉగ్రదాడి, 2001 పార్లమెంటుపై దాడి, ఉరి, పఠాన్‌కోట్ ఘటనలు, రియాసి, పహల్గాంలో

మిగతా 2లో..



## వారిని ఇబ్బందులు పెట్టొద్దు..
### అధికారులకు మంత్రి సీతక్క క్లాస్

**నవభారత్, హైదరాబాద్, మే 17**

ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనులు చాలా ఇబ్బందులు పడుతున్నారని మంత్రి సీతక్క అన్నారు. గిరిజనుల సమస్యలను పరిష్కరించే దిశగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఇవాళ(శనివారం) తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ములుగు నియోజకవర్గానికి సంబంధించి ఏజెన్సీ ప్రాంతాల్లో నూతన రోడ్లు, ప్రభుత్వ భవనాల నిర్మాణం, పెండింగ్ పనులు, పనుల పురోగతిపై మంత్రి సీతక్క సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పీసీసీఎఫ్ డాక్టర్ జి.అపర్ణ, ములుగు, మహబూబాబాద్ డీఎఫ్ఓలు, ఐటీడీఏ ఇంజనీర్లు, అధికారులు,

మిగతా 2లో..



## పాకిస్థాన్‌కు సమాచారం..
### మహిళా యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా సహా ఆరుగురు అరెస్టు..

**నవభారత్, హర్యానా, మే 17**

ఇండియాలోనే ఉంటూ మన శత్రుదేశమైన పాకిస్థాన్‌కు పలువురు కీలక సమాచారం చేరవేశారు. ఈ క్రమంలోనే తాజాగా పాకిస్థాన్ తరఫున గూఢచర్యం చేస్తున్నారనే ఆరోపణలపై హర్యానాకు చెందిన మహిళా యూట్యూబర్ బ్లాగర్ జ్యోతి మల్హోత్రాతో సహా ఆరుగురు భారతీయ పౌరులను అరెస్టు చేశారు. జ్యోతి 'ట్రావెల్ విత్ జో' అనే యూట్యూబ్ ఛానల్ నిర్వహిస్తోంది. ఈ క్రమంలోనే దేశానికి సంబంధించిన సున్నితమైన సమాచారాన్ని ఆమె లీక్ చేసి పాకిస్థాన్‌కు పంపించినట్లు ఆరోపణలు ఎదుర్కొన్నారు. గతంలో వెళ్లి..

మిగతా 2లో..





# మహిళా సంఘాలకు ప్రోత్సాహం

గుర్తుచేశారు. మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీ లాభాల బాటలో నడుస్తోందని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల నిర్వహణను అమ్మ ఆదర్శ పాఠశాలల పేరుతో ఆడబిడ్డలకు అప్పగించామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

మహిళా సంఘాలకు భరోసా..

'విద్యార్థుల యునిఫార్మ్ కుట్టుపనిని మహిళా సంఘాలకు అప్పగించి వారికి భరోసా అందించాం. వ్యాపారంలో మహిళలను ప్రోత్సహిస్తున్నాం. పెట్రోల్ బంకులు, సోలార్ విద్యుత్ ఉత్పత్తి వ్యాపారాలను చేసేందుకు మహిళా సంఘాలను ప్రోత్సహిస్తున్నాం. అదానీ, అంబానీలకు పరిమితమైన వ్యాపారాలను మహిళలు చేసేలా ప్రోత్సహిస్తున్నాం. శిల్పారామంలో స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల ప్రదర్శనకు స్టాల్స్‌ను కేటాయించాం. ఆడబిడ్డలు ఆత్మగౌరవంతో నిలబడినప్పుడే రాష్ట్రం ఆర్థికంగా పురోగతి సాధిస్తుందని మేం నమ్ముతున్నాం. స్వయం సహాయక సంఘాల సభ్యుల సంఖ్యను కోటికి పెంచుకోవాలని కోరుతున్నా. మీ రేవంతన్నగా మీకు ప్రోత్సాహం అందిస్తాం' అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

ఆర్థిక క్రమశిక్షణ మా ఆడబిడ్డల సొంతం..

'దేశంలో రూ.16 లక్షల కోట్లు కార్పొరేట్ కంపెనీలకు అప్పు ఇస్తే ఎగ్గొట్టి దేశం విడిచి వెళ్లారు. కానీ ఆడబిడ్డలకు అప్పు ఇస్తే.. ఒక్క రూపాయి ఎగ్గొట్టకుండా వడ్డీతో సహా చెల్లిస్తున్నారు. ఆర్థిక క్రమశిక్షణ మా ఆడబిడ్డల సొంతం. ఇప్పటికే వెయ్యి మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి వ్యాపారాన్ని మహిళలకు అప్పగించాం. మీరు సమర్ధవంతంగా నిర్వహిస్తే అవసరమైతే మరో వెయ్యి మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి వ్యాపారాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నాం. స్వయం సహాయక సంఘాల మహిళలు ఉత్పత్తి చేసిన వాటినే రాష్ట్రానికి వచ్చే అతిథులకు బహుమతులుగా అందిస్తున్నాం. తెలంగాణ ఆడబిడ్డలను ప్రోత్సహించడమే మా ప్రభుత్వ విధానం. పట్టణ ప్రాంతాల్లోని మహిళలను స్వయం సహాయక సంఘాల్లో చేర్చేందుకు ప్రత్యేక డ్రైవ్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశిస్తున్నా. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే మా ప్రభుత్వ లక్ష్యం'అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# ముంబైలో హై అలెర్ట్

నవభారత్, ముంబై, మే 17

దేశంలో ఉగ్రవాదుల ఏరివేత కొనసాగుతోంది. మరోవైపు ముంబైలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ అంతర్జాతీయ విమానాశ్రయం, తాజ్ మహల్ ప్యాలెస్ హోటల్‌ను బాంబుతో పేల్చేస్తామంటూ బెదిరింపు ఇమెయిల్ వచ్చింది. ఉగ్రవాదులు అఫ్జల్ గురు, సైవక్కు శంకర్‌లను ఉరితీసినందుకు ప్రతీకారం అంటూ ఆ ఇమెయిల్‌లో బెదిరింపులు ఉన్నాయి. పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఆయా ప్రాంతాల్లో భద్రతను పెంచారు. మెయిల్ పంపిన వారిని గుర్తించడానికి ప్రయత్నాలు మొదలు పెట్టారు.

దేశ ఆర్థిక రాజధాని ముంబై అంతర్జాతీయ విమానాశ్రయం, తాజ్ మహల్ ప్యాలెస్ హోటల్‌కు బాంబు బెదిరింపులు వచ్చాయి. ముంబైలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ అంతర్జాతీయ విమానాశ్రయంపై మరోసారి బాంబు దాడి చేస్తామని బెదిరింపు లేఖను ముంబై విమానాశ్రయ పోలీసుల ఇమెయిల్ ఐడికి మెయిల్ ద్వారా పంపించారు. తాజ్ మహల్ ప్యాలెస్ హోటల్, విమానాశ్రయంపై బాంబు దాడి జరుగనున్నదని ఆ ఇమెయిల్ లో పేర్కొన్నారు.

ముంబై విమానాశ్రయం, తాజ్ మహల్ ప్యాలెస్ పై బాంబు దాడి చేస్తామని బెదిరింపు ఇమెయిల్ కలకలం సృష్టించింది. పోలీసులు, భద్రతా సంస్థలు అప్రమత్తమై దర్యాప్తు ప్రారంభించాయి. ఆ మెయిల్‌లో ఉగ్రవాదులు అఫ్జల్ గురు, సైవక్కు శంకర్‌లను "అన్యాయంగా ఉరితీయడం" గురించి ప్రస్తావిస్తూ.. బెదిరింపు లేఖలో పేర్కొన్నారు. ముంబై పోలీసులు ఆ మెయిల్ పంపిన వ్యక్తిని పట్టుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారు.

భద్రతా సంస్థలు అప్రమత్తం

బెదిరింపు ఈమెయిల్స్ అందిన తర్వాత భద్రతా సంస్థలు అప్రమత్తమయ్యాయి. దీని తరువాత ముంబై అంతటా పారామిలిటరీ దళాలను మోహరించారు. ఇక్కడ డాగ్ స్క్వాడ్ బృందం ముంబైలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ అంతర్జాతీయ విమానాశ్రయం, తాజ్ మహల్ ప్యాలెస్ హోటల్‌లోని ప్రతి మూలను శోధించింది. ముంబై పోలీసులు ఆ మెయిల్ పంపిన వ్యక్తి కోసం వెతకడం ప్రారంభించారు. గతంలో కూడా ఛత్రపతి శివాజీ మహారాజ్ అంతర్జాతీయ విమానాశ్రయానికి బాంబు దాడి బెదిరింపు వచ్చింది.

# హైదరాబాద్ పోలీసులకు అరుదైన గౌరవం

పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ సీఎం రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీపీ సీవీ ఆనంద్‌ను సీఎం రేవంత్ రెడ్డి అభినంధించారు.

మాదకద్రవ్యాల నియంత్రణలో 138 దేశాలతో పోటీ పడి ఈ రోజు తెలంగాణ పోలీస్ ప్రపంచంలో నెంబర్ వన్ స్థానాన్ని సాధించడం గర్వంగా ఉంది తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా ఆయన పోస్ట్ చేశారు. వివిధ రంగాల్లో ప్రపంచానికి తెలంగాణ రోల్ మోడల్ గా ఉండాలన్నది నా ఆకాంక్ష.. ఈ ఘనతను సాధించిన హైదరాబాద్ నార్కొటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ చీఫ్ సీవీ ఆనంద్‌కు, ఆయన బృందానికి నా ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నట్టు ఆయన పోస్ట్‌లో పేర్కొన్నారు. డ్రగ్స్ ఫ్రీ తెలంగాణ కోసం నేను కంటున్న కలలను సాకారం చేయడానికి కృషి చేస్తున్న ప్రతి పోలీస్‌కు నేను మద్దతుగా ఉంటాను అంటూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన పోస్ట్‌లో రాసుకొచ్చారు.

వివిధ రంగాల్లో%ొ% ప్రపంచానికి తెలంగాణ రోల్ మోడల్ గాఉండాలన్నది నా ఆకాంక్ష. మాదకద్రవ్యాల నియంత్రణలో%ొ% 138 దేశాలతో పోటీ పడి%ొ%ఈ రోజు తెలంగాణ పోలీస్%ొ% ప్రపంచంలో నెంబర్ వన్ స్థానాన్ని సాధించడం గర్వంగా ఉంది.తెలంగాణ పోలీసులను అరుదైన గౌరవం వరించింది. మాదకద్రవ్యాల నివారణకు వారు చేస్తున్న కృషికి ప్రపంచ స్థాయి గుర్తింపు దక్కింది. డ్రగ్? కంట్రోల్? కేటగిరీలో నిర్వహించిన పోటీలో హైదరాబాద్ నార్కోటిక్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ తొలి స్థానం కైవసం చేసుకుది. ఈ మేరకు హైదరాబాద్ నార్కోటిక్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్( హెచ్ ఎన్ఈడబ్ల్యూ) చీఫ్ సీవీ ఆనంద్ శుక్రవారం 'ఎక్సలెన్స్ ఇన్ యాంటీ- నార్కోటిక్స్' అవార్డు అందుకున్నారు. దుబాయ్ ప్రభుత్వం నిర్వహించిన 'వరల్డ్ పోలీస్ సమిట్?' 2025లో భాగంగా శుక్రవారం అవార్డులు ప్రదానం చేసింది. ఈ సమిట్‌లో 138 దేశాల నుంచి ఆయా పోలీస్ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు

హైదరాబాద్ పోలీసులకు సీఎం అభినందనలు

హైదరాబాద్ పోలీసులకు అంతర్జాతీయస్థాయిలో గుర్తింపు లభించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. మాదక ద్రవ్యాల నియంత్రణలో తెలంగాణ పోలీస్ నెంబర్‌లో నిలవడం గర్వంగా ఉందన్నారు. డ్రగ్ ఫ్రీ తెలంగాణ (%ణతీబస్త్ర ఖీతీవవ ఎవశ్రీఖఅస్త్రుఅఖ%) కోసం తన కలలను సాకారం చేస్తున్న పోలీసులకు ఎప్పుడు మద్దతుగా ఉంటానని స్పష్టం చేశారు. ఈ మేరకు సోషల్ మీడియాలో ఎక్స్‌లో ముఖ్యమంత్రి రేవంత్ పోస్ట్ చేశారు.

రేవంత్ ట్వీట్ ఇదే

వివిధ రంగాల్లో ప్రపంచానికి తెలంగాణ రోల్ మోడల్ గాఉండాలన్నది నా ఆకాంక్ష. మాదకద్రవ్యాల నియంత్రణలో 138 దేశాలతో పోటీ పడి ఈ రోజు తెలంగాణ పోలీస్ ప్రపంచంలో నెంబర్ వన్ స్థానాన్ని సాధించడం గర్వంగా ఉంది. ఈ ఘనతను సాధించిన హైదరాబాద్ నార్కొటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ చీఫ్ సీవీ ఆనంద్‌కు, ఆయన బృందానికి నా ప్రత్యేక అభినందనలు. డ్రగ్స్ ఫ్రీ తెలంగాణ కోసం నేను కంటున్న కలలను సాకారం చేయడానికి కృషి చేస్తున్న ప్రతి పోలీస్‌కు నేను మద్దతుగా ఉంటాను అంటూ సీఎం రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు.

# మానవళికి ముప్పుగా మారిన పాక్..

ఏడుగురు పర్యాటకులను కాల్చిచంపడం వంటివి ఈ కోవలేనివే. ఈ ఉగ్రదాడులు మానవాళికి ముప్పు. వరుసపెట్టి జరుగుతున్న ఈ అమానుష దాడులు ఏళ్లతరబడి ఇండియాను కుదిపేస్తున్నాయి" అని ఒవైసీ అన్నారు.జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో ఏప్రిల్ 22న ఉగ్రవాదులు అత్యంత కిరాతకంగా 26 మంది టూరిస్టులను కాల్చిచంపారు. దీంతో 'ఆపరేషన్ సిందూర్' పేరుతో భారత్ మే 7న ఉగ్రవాదులపై విరుచుకుపడింది. పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని 9 ఉగ్రశిబిరాలపై మెరుపుదాడి జరిపి 100 మందికి పైగా ఉగ్రవాదులను మట్టుబెట్టింది. ఇస్లామిక్ దేశం అని చెప్పుకుంటూ పాక్ ఉగ్రదాడులకు దిగుతుండటాన్ని ప్రపంచ దేశాల ముందు ఎండగట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా ఒవైసీ అన్నారు. "పాకిస్తాన్ తనను తాను ఇస్లామిక్ దేశంగా ప్రచారం చేసుకునే ప్రయత్నాలు చేస్తోంది. కానీ ఇండియాలో 20 కోట్ల మంది ముస్లింలు ఉన్నారు. ఈ విషయాన్ని కూడా ప్రపంచ దృష్టికి మనం తీసుకెళ్లాలి" అని అన్నారు.

పాకిస్తాన్ సిద్ధాంతం ఇదే..

మతపరమైన విభజనలు సృష్టించడం, దేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీయడం పాకిస్తాన్ అప్రకటిత సిద్ధాంతమని ఒవైసీ వెల్లడించారు. 1947లో జమ్మూకశ్మీర్‌లోకి గిరిజన ఆక్రమణదారులను పాకిస్తాన్ పంపినప్పుడే ఆ దేశం పన్నాగలను భారత్ కనిపెట్టిందని అన్నారు. అప్పట్నించి పాకిస్తాన్ తమాషా చేస్తూనే ఉందని, రేపటి రోజు కూడా చేయవచ్చని, దీనికి ఫుల్‌స్టాప్ పెట్టే ఆలోచన దానికి ఎంతమాత్రం లేదని చెప్పారు. అయితే, పహల్గాం ఉగ్రదాడితో భారత్ ఇంకెంతమాత్రం సహించగలిగే పరిస్థితి లేకపోయిందని చెప్పారు. పాక్ ప్రేరేపిత ఉగ్రవాదాన్ని అంతర్జాతీయ వేదికల దృష్టికి భారత్ తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. విదేశాలకు పంపించే అఖిల పక్ష ప్రతినిధుల బృందంలో తాను ఉండే విషయం కానీ చైర్‌పర్సన్ ఎవరనేది కానీ తనకు తెలియదని ఒక ప్రశ్నకు సమాధానంగా ఒవైసీ చెప్పారు.

# జయహో ఆపరేషన్ సింధూర్

జయహో ఆపరేషన్ సింధూర్.. భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు. ట్యాంక్‌బండ్‌పై తిరంగా ర్యాలీ రాత్రి వరకు కొనసాగింది. పలువురు సినీ, రాజకీయ ప్రముఖులతో పాటు వేలాదిమంది యువత, ర్యాలీకి తరలివచ్చారు.

# ఆ కేసులో మంత్రి శ్రీధర్ బాబుకు ఊరట

నవభారత్, హైదరాబాద్, మే 17

తెలంగాణ మంత్రి శ్రీధర్ బాబుకు నాంపల్లిలోని ప్రజా ప్రతినిధుల కోర్టులో ఊరట లభించింది. కాళేశ్వరం ప్రాజెక్టు ప్రజాభిప్రాయ సేకరణ సందర్భంగా అధికారుల విధులకు ఆటంకం కలిగించారన్న కేసును ఇవాళ(శనివారం) నాంపల్లిలోని ప్రత్యేక న్యాయస్థానం కొట్టి వేసింది. 2017 ఆగస్టు 23వ తేదీన పెద్దపల్లి జిల్లా బసంత్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో శ్రీధర్ బాబుపై కేసు నమోదైన విషయం తెలిసిందే. శ్రీధర్ బాబుతో పాటు 300 మంది రైతులపై పోలీసులు కేసు నమోదు చేశారు. సరైన ఆధారాలు, సాక్ష్యాలు లేకపోవడంతో ఈ కేసును న్యాయస్థానం కొట్టివేసింది. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మీడియాతో మాట్లాడారు.

కాళేశ్వరంతో రైతులు నష్టపోతున్నారని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. న్యాయస్థానాలపైన తమకు నమ్మకం ఉందని చెప్పారు. తప్పుడు ఆరోపణలతో పెట్టిన ఈ కేసు ఎప్పటికీ నిలువదని అన్నారు. భూములు కోల్పోయిన రైతుల పక్షాన తాము నిలబడ్డామని తెలపారు. న్యాయమూర్తి ఈ కేసును కొట్టివేయడం జరిగిందని.. ఇది రైతుల విజయమని అన్నారు. ఆనాడు కేసీఆర్ ప్రభుత్వంలో పోలీసులు అడ్డగోలుగా రైతుల మీద లాఠీఛార్జ్ చేశారని, అప్పుడు తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేదని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు.

కాళేశ్వరం భూ నిర్వాసితుల పక్షాన తాము నిలబడ్డామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఈ కేసు కొట్టివేయడం ఇది ప్రజల, రైతుల విజయమని ఉద్ఘాటించారు. కేసీఆర్ ప్రభుత్వం కాళేశ్వరం కట్టిన రైతులకు ఉపయోగపడలేదని... ఈ ప్రాజెక్టు ఎంతోకాలం నిలవలేదని అన్నారు. కాళేశ్వరంపైన కమిషన్ విచారణ చేస్తోందని స్పష్టం చేశారు. తప్పు చేసిన ప్రతి ఒక్కరికి ఈ కేసులో శిక్ష పడుతుందని మంత్రి శ్రీధర్ బాబు హెచ్చరించారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో కాళేశ్వరం పేరుతో భారీగా అవినీతికి పాల్పడ్డారని మంత్రి శ్రీధర్ బాబు ఆరోపణలు చేశారు.

# వారిని ఇబ్బందులు పెట్టొద్దు..

కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

అటవీ చట్టాలు, అభయారణ్య చట్టాలకు లోబడి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని మంత్రి సీతక్క ఆదేశాలు జారీ చేశారు. ఏజెన్సీ ప్రాంతాల్లో గుడులు, బడులు, ఆస్పత్రులు, కనీస మౌలిక సదుపాయాల కల్పనకు ఆర్వోఎఫ్ఆర్ చట్టం అడ్డుకాదని మంత్రి సీతక్క గుర్తు చేశారు. అందుకే అటవీ అభయారణ్య చట్టాలను సమన్వయం చేస్తూ అభివృద్ధి కార్యక్రమాలకు ఆటంకం లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. ఏజెన్సీ ఏరియాల్లో దేవాదుల వంటి ప్రాజెక్టులు నిర్మించినప్పుడు, తరతరాలుగా అడవుల్లో నివసిస్తున్న ప్రజల అవసరం మేరకు రోడ్లు నిర్మించడంలో అభ్యంతరాలు ఎందుకని అటవీ శాఖ అధికారులను మంత్రి సీతక్క ప్రశ్నించారు.

దుబ్బగూడం, కొండపర్తి వంటి గ్రామాలకు రహదారులు లేకపోవడం వల్ల కనీసం అంబులెన్స్ వెళ్లే పరిస్థితి లేదని మంత్రి సీతక్క చెప్పారు. అందుకే నిబంధనల పేరుతో ప్రజలను ఇబ్బందులు పెట్టవద్దని మంత్రి సీతక్క సూచించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం నిధులు మంజూరు చేసినా పనులు చేపట్టేందుకు కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదని మంత్రి సీతక్క గుర్తు చేశారు. అటవీశాఖ అధికారులు, రోడ్లు భవనాలు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం, ఐటీడీఏ అధికారులు ప్రత్యేకంగా చొరవ తీసుకొని కనీస రహదారి సదుపాయాలు కల్పించాలని మంత్రి సీతక్క సూచించారు.

మంత్రి సీతక్క ఆదేశాలతో కనీస రహదారుల నిర్మాణానికి ఎలాంటి ఆటంకాలు కల్పించబోమని అటవీ అధికారులు చెప్పారు. అటవీ, అభయారణ్య చట్టాలు నిబంధనలకు అనుగుణంగా రోడ్లు, కల్వర్టులు, లోకాజ్ వేల నిర్మాణానికి ప్రత్యామ్నాయ మార్గం చూస్తామని పీసీసీఎఫ్, అటవీ శాఖ అధికారులు, డీఎఫ్ఓలు హామీ ఇచ్చారు. తారు, సిమెంట్ రోడ్ల నిర్మాణానికి అటవీ అభయారణ్య చట్టాలు అంగీకరించని పక్షంలో పటిష్టంగా ఉండేలా గ్రావెల్, మట్టి రోడ్ల నిర్మాణాలను చేపడతామని అటవీశాఖ అధికారులు చెప్పారు. ములుగు నియోజకవర్గ ఏజెన్సీలో పెండింగ్ పనుల జాబితాను అటవీ శాఖ అధికారులకు అందించి.. ఆర్ అండ్ బీ ఇంజనీరింగ్ విభాగంతో చర్చించి పనులు త్వరగా పూర్తి చేయాలని మంత్రి సీతక్క ఆదేశాలు జారీ చేశారు.

# పాకిస్థాన్‌కు సమాచారం..

అయితే జ్యోతి 2023లో పాకిస్థాన్‌కు వెళ్లి, అక్కడ పాకిస్థాన్ హైకమిషన్ ఉద్యోగి డానిష్‌తో పరిచయం ఏర్పరచుకున్నట్లు దర్యాప్తులో తేలింది. డానిష్ ఆమెను పాకిస్థాన్ నిఘా ఏజెంట్లకు పరిచయం చేశాడు. ఆ క్రమంలో ఆమె ఎన్‌క్రిప్టెడ్ మెసేజింగ్ యాప్‌ల ద్వారా వారితో సంబంధాలు కొనసాగించినట్లు వెలుగులోకి వచ్చింది. ఈ కేసులో పంజాబ్‌లోని మాలెర్‌కోట్లాకు చెందిన ఇద్దరు వితంతువులు సహా మొత్తం ఆరుగురిని అరెస్టు చేశారు. భారత సైనిక స్థావరాలు, వ్యూహాత్మక ప్రదేశాల గురించి సమాచారాన్ని పాకిస్థాన్ పంపినట్లు వారిపై ఆరోపణలు ఉన్నాయి.

మనీ, మ్యారేజ్ ఆశతో..

పాకిస్థాన్ ఏజెంట్లు వీరికి డబ్బు ఆశ చూపించి వలలో వేసుకున్నారని భద్రతా వర్గాలు చెబుతున్నాయి. కొన్ని సందర్భాలలో పెళ్లి కూడా చేసుకుంటామని తప్పుడు వాగ్దానాలు చేశారని తెలుస్తోంది. ప్రస్తుతం నిందితులందరినీ విచారిస్తున్నారు. పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడి తర్వాత భారత భద్రతా సంస్థలు మరింత అప్రమత్తంగా ఉన్నాయి. దేశవ్యాప్తంగా సోదాలు నిర్వహిస్తున్నారు. దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై వెంటనే చర్యలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలోనే తాజాగా వీరి గురించి తెలిసింది.

పహల్గామ్ దాడి తర్వాత..

ఏప్రిల్ 22, 2025న జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్‌లో పాకిస్థాన్‌కు చెందిన ఉగ్రవాదులు దాడులు చేసి 26 మంది అమాయకులను కాల్చి చంపారు. దీనికి ప్రతిస్పందనగా భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ ద్వారా రివేంజ్ తీర్చుకుంది. ఆ క్రమంలో పాకిస్థాన్‌లోని అనేక ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసింది. ఈ దాడిలో 40 మంది పాకిస్థాన్ సైనికులు, 100 మందికి పైగా ఉగ్రవాదులు మరణించినట్లు సమాచారం.

# తెలంగాణ విద్యుత్తు రంగానికి దిశానిర్దేశం..

## అధికారులకు సీఎం రేవంత్ కీలక ఆదేశాలు

నవభారత్, హైదరాబాద్, మే 17

తెలంగాణలో గతంలో ఎన్నడూ లేనంతగా విద్యుత్తు డిమాండ్ పెరగడంతో, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని విద్యుత్తు సరఫరాను సమర్థవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అభివృద్ధి చర్యలు, పారిశ్రామిక విస్తరణ నేపథ్యంలో విద్యుత్తు డిమాండ్ మరింత పెరిగే అవకాశం ఉండటంతో దీన్ని ముందుగానే అంచనా వేసి ప్రణాళికలు రూపొందించాలన్నారు.

పెట్టుబడులు వెల్లువెత్తిన నేపథ్యం

తెలంగాణ రాష్ట్రానికి ఇప్పటికే రికార్డు స్థాయిలో పెట్టుబడులు వచ్చాయి. ముఖ్యంగా పారిశ్రామిక రంగం, గ్లోబల్ కెపాబులిటీ సెంటర్లు, డేటా సెంటర్లు, మాస్ ట్రాన్స్‌పోర్టేషన్ ప్రాజెక్టులు (మెట్రో, ఎలక్ట్రిక్ వెహికిల్స్) వృద్ధి చెందుతున్నందున, విద్యుత్తు అవసరాలపై మరింత దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి స్పష్టంగా చెప్పారు. ఇందుకోసం పునరుత్పాదక విద్యుత్తుపై ప్రత్యేకంగా దృష్టి కేంద్రీకరించాలని సూచించారు.

విద్యుత్తు డిమాండ్ పెరుగుదల - గణాంకాలు

గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది విద్యుత్తు డిమాండ్ 9.8 శాతం పెరిగింది. 2024లో అత్యధికంగా 17,162 మెగావాట్ల డిమాండ్ నమోదైంది. 2025%-%26 నాటికి ఇది 18,138 మెగావాట్లకు, 2034%-%35 నాటికి 31,808 మెగావాట్లకు చేరుకునే అవకాశం ఉందని అధికారులు అంచనా వేశారు. ఇదే సమయంలో విద్యుత్తు సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్తును అందించడంలో తెలంగాణ ప్రభుత్వం ఆదర్శంగా నిలిచిందని ముఖ్యమంత్రి ప్రశంసించారు.

మూడు సంవత్సరాల విద్యుత్తు ప్రణాళిక

రాబోయే మూడు సంవత్సరాల్లో విద్యుత్తు డిమాండ్ మరింత పెరిగే అవకాశం ఉన్నందున, ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. నీటిపారుదల ప్రాజెక్టులు, మెట్రో విస్తరణ, రైల్వే ప్రాజెక్టులు, ఇతర మాస్ ట్రాన్స్‌పోర్ట్ అవసరాల కోసం విద్యుత్తు డిమాండ్‌ను పరిగణనలోకి తీసుకోవాలని అన్నారు. అలాగే గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు ఇతర కార్పొరేషన్ల అవసరాలకూ సరిపడే విధంగా విద్యుత్తు అందించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

క్లీన్ ఎనర్జీ, ఫ్లోటింగ్ సోలార్‌పై దృష్టి

క్లీన్ ఎనర్జీ, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని సీఎం సూచించారు. ఫ్లోటింగ్ సోలార్ విద్యుత్ ఉత్పత్తికి రాష్ట్రంలో ఉన్న అవకాశాలను పూర్తిగా వినియోగించుకోవాలని, ఇటీవల ప్రవేశపెట్టిన 'క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ'పై అధికారులు పూర్తి ఫోకస్ పెట్టాలని సూచించారు. విద్యుత్తు రంగంలో ప్రఖ్యాతిగాంచిన ప్రపంచ దిగ్గజ సంస్థలను పెట్టుబడులకు ఆకర్షించాలని చెప్పారు.

డేటా సిటీ –హైదరాబాద్ భవిష్యత్ దిశ

హైదరాబాద్ దేశంలోని గ్లోబల్ కెపాబులిటీ సెంటర్ల హబ్‌గా మారిందని, త్వరలో డేటా సెంటర్ల హబ్‌గా అభివృద్ధి చెందబోతుందని సీఎం తెలిపారు. డేటా సిటీగా హైదరాబాద్‌ను అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. దీంతో వచ్చే విద్యుత్తు అవసరాలను ముందుగానే గుర్తించి, ప్లానింగ్ చేసుకోవాలన్నారు.

ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులకు విద్యుత్తు ప్రణాళిక

అవుటర్ రింగ్ రోడ్ నుంచి రీజనల్ రింగ్ రోడ్ వరకు నిర్మించే రేడియల్ రోడ్లు, శాటిలైట్ టౌన్‌షిప్‌లకు కావాల్సిన విద్యుత్తు అవసరాలపై హెచ్ఎండీఏతో విద్యుత్తు శాఖ సమన్వయం చేయాలని సూచించారు. అలాగే భవిష్యత్తులో విద్యుత్తు డిమాండ్‌కు తగిన విధంగా సబ్‌స్టేషన్ల అప్‌గ్రేడ్, విద్యుత్తు లైన్ల ఆధునీకరణ కార్యక్రమాలు చేపట్టాలని చెప్పారు.

ఫ్యూచర్ సిటీకి ప్రత్యేక విద్యుత్తు ప్రణాళిక

ఫ్యూచర్ సిటీ ప్రాంతంలో విద్యుత్తు టవర్లు, పోల్స్, లైన్లు బహిరంగంగా కనిపించకూడదని, హైటెన్షన్ లైన్లను కూడా ఆ ప్రాంతం నుంచి తరలించాల్సిన అవసరం ఉందని సీఎం స్పష్టం చేశారు. ఆ ప్రాంతానికి పూర్తిగా భూగర్భ విద్యుత్తు లైన్లను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు.

స్మార్ట్ పోల్స్ పై ప్రయోగాత్మక చర్యలు

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో స్మార్ట్ పోల్స్‌ను ప్రయోగాత్మకంగా అమలు చేయాలని, తొలిదశలో సచివాలయం, నెక్లెస్ రోడ్, కేబీఆర్ పార్కు వంటి ప్రాంతాల్లో అమలు ప్రారంభించాలని చెప్పారు.

సోలార్ విద్యుత్తు వినియోగానికి ప్రణాళిక

అవుటర్ రింగ్ రోడ్ పొడవునా సోలార్ విద్యుత్తును వినియోగించుకునే ప్రణాళికపై దృష్టి పెట్టాలని సూచించారు. అలాగే పాదచారుల మార్గాలు, నాలాలపై సోలార్ విద్యుత్తు ఉత్పత్తికి ఉన్న అవకాశాలను అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశించారు.

సమీక్షా సమావేశానికి హాజరైన అధికారులు

జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో జరిగిన ఈ సమీక్షా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డితో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, సీఎంవో ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, ట్రాన్స్కో సీఎండీ కృష్ణ భాస్కర్, ఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ అలీ, టీజీ రెడ్కో ఎండీ అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# సంపాదకీయం

## తిరోగమనంలో పురోగామి భారత్

భారత్, పాకిస్థాన్‌లు ఏకోదరులు. బ్రిటిష్ వలస పాలన నుంచి ఏకకాలంలో విముక్తమై స్వతంత్ర దేశాలుగా ఆవిర్భవించాయి. ఉమ్మడి రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక వారసత్వమున్నప్పటికీ ఎనిమిది దశాబ్దాల స్వతంత్ర అస్తిత్వంలో అవి భిన్న బాటలలో నడిచాయి. భారత ఆర్థిక వ్యవస్థ శీఘ్రగతిన అభివృద్ధి చెందింది. భారత్ తలసరి ఆదాయం పాకిస్థాన్ తలసరి ఆదాయం కంటే రెండు రెట్లు ఎక్కువ. ఇండియా సమైక్యంగా ఉన్నది. పాకిస్థాన్ 1971లో, అత్యధిక జనాభా ఉన్న తన తూర్పు విభాగాన్ని కోల్పోయింది. తూర్పు పాకిస్థాన్ బంగ్లాదేశ్‌గా ప్రభవించింది. ఇండియా విధిగా ప్రతి ఐదేళ్ల కొకసారి ఎన్నికలు నిర్వహిస్తోంది. అధికారానికి వివిధ రాజకీయ పార్టీలు తీవ్రంగా పోటీదుతున్నాయి. పాకిస్థాన్‌లో ఎన్నికలు ఎప్పుడు నిర్వహించాలి, ఫలితాలు ఎలా ఉండాలన్న విషయాన్ని సైనికాధికారులు నిర్ణయిస్తారు! పాకిస్థాన్ కంటే ఇండియా ఎందుకు మెరుగ్గా, సమున్నతంగా ఉన్నది? తమ మత ఔన్నత్యం ఉత్కృష్టమైనది కనుక ఇస్లాంపై స్వతస్సిద్ధ, ఆధిక్యత కలిగి ఉన్నదని, ఇదే భారత్ సమున్నతికి కారణమని హిందూ మత దురభిమానులు ప్రగాఢంగా విశ్వసిస్తారు. సత్యమేమిటి? అది భిన్నంగా ఉన్నది.భారత ప్రజాస్వామిక గణతంత్ర రాజ్య (భారత రిపబ్లిక్) పితామహులు, మాతృమూర్తులు మత దురభిమానాన్ని తోసిపుచ్చారు. మత ప్రాతిపదిక ఆధిక్యతావాదాలను తిరస్కరించారు. ఇదే మనలను పాకిస్థాన్‌కు భిన్నంగా ప్రగతిశీల బాటలో నిలిపింది. భారత రాజ్యాంగం పురాతన హిందూ రాజరిక పాలనా నమూనాలను తిరస్కరించింది. ఒక వ్యక్తి, ఒక ఓటు ఆధారంగా ఉండే రాజకీయ వ్యవస్థ వైపు మొగ్గు చూపింది. కుల అసమానతలు, జెండర్ వివక్షలతో ఘనీభవించిన సంప్రదాయ సామాజిక నిచ్చెన మెట్ల వ్యవస్థను గర్హించింది.

మతాన్ని రాజ్యవ్యవస్థతో మిళితం చేసేందుకు నిర్ద్వంద్వంగా నిరాకరించింది. పాకిస్థాన్ అలా చేసినప్పటికీ భారత్ తన లౌకిక, ప్రజాస్వామిక విశ్వాసాలకు పూర్తిగా కట్టుబడిపోయింది. స్వతంత్ర భారతదేశ నాయకులు ఆధునిక విజ్ఞానశాస్త్రానికి అధిక ప్రాధాన్యమిచ్చారు. సహేతుక ఆలోచనా ధోరణులను పెంపొందించారు. ఆర్థిక ప్రగతిని ప్రోత్సహించారు. భారత రిపబ్లిక్ సంస్థాపక విలువలు అయిన ప్రజాస్వామ్యం, బహుళత్వ వాదంను ఇండియా సదా గౌరవించలేదు, అనుసరించ లేదు. 1975%-%77 అత్యవసర పరిస్థితి కాలంలో దేశ ప్రజలకు ప్రజాస్వామిక హక్కులు, పౌర స్వేచ్ఛలు లభించలేదు. కశ్మీర్, ఈశాన్య రాష్ట్రాలు రాజ్యవ్యవస్థ హింసాకాండను చవి చూశాయి. మైనారిటీలపై మళ్లీ మళ్లీ దాడులు జరుగుతూనే ఉన్నాయిబీ విదేశీయులపై తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తమవుతూనే ఉన్నాయి. అయినప్పటికీ రిపబ్లిక్ సంస్థాపక విలువలు సుస్థిరంగా ఉన్నాయి. 1991లో లైసెన్స్%-%పర్మిట్%-%కోటా రాజ్ రద్దయిన దరిమిలా రెండున్నర దశాబ్దాలలో దేశంలో అద్వితీయమైన అభివృద్ధి జరిగింది. ఇండియా కనుక సంకుచిత ప్రాతిపదికలపై ప్రాంతాల వారిగా చీలిపోయినా, నిరంకుశ పాలనలో ఉండిపోయినా, లేక మత రాజ్యంగా పరిణమించినా ఆ అద్భుత ఆర్థిక ప్రగతి సాధ్యమయ్యేది కాదు. ప్రచ్ఛన్నయుద్ధానంతర పరిస్థితులు ఆర్థిక పురోగతికి కల్పించిన అవకాశాలను పాకిస్థాన్ సద్వినియోగం చేసుకోలేకపోయింది. ఎందుకని? దేశ రాజకీయాలలో సైన్యం జోక్యం పెరిగిపోవడం, పాకిస్థానీయుల దైనందిన జీవితాలలో ఛాందసవాద ఇస్లాం ప్రభావం పెరిగి పోవడమే అందుకు కారణాలు. భారత్‌కు వ్యతిరేకంగా ఉగ్రవాద కార్యకలాపాలను ప్రోత్సహించడం, ఒసామా బిన్‌లాదెన్‌కు ఆశ్రయమివ్వడం, అణ్వస్త్రాల వ్యాప్తికి కీలకంగా తోడ్పడడం మొదలైనవి అంతర్జాతీయ సమాజంలో పాకిస్థాన్ ప్రతిష్ఠను దెబ్బతీశాయి. భారత్, పాకిస్థాన్‌లు పూర్తిగా భిన్న బాటల్లో నడిచినప్పటికీ ప్రపంచ దేశాలు ఇప్పటికీ కొన్నిసార్లు రెండిటినీ ఒకే గాటన నిలబెడుతున్నాయి. ప్రతి విషయంలోను ఉభయ దేశాలను కలిపి ప్రస్తావిస్తున్నాయి! కశ్మీర్‌పై మూడు యుద్ధాలు జరగడమే అందుకొక ప్రధాన కారణం. అయితే ఈ శతాబ్ది తొలినాళ్ల నాటికి భారత్ అన్ని విధాల అసాధారణ పురోగతి సాధించడంతో 'ఇండో%-%పాక్' ప్రశ్నపై తర్జనభర్జనలు ఆగిపోయాయి. ఇండియా తన అద్భుత పురోగతితో ఫలప్రదంగా పాకిస్థాన్‌తో తనను కలిపి చూసే ధోరణుల నుంచి బయటపడింది. అదే సమయంలో ఇండియాను చైనాతో కలిపి ప్రస్తావించడం ప్రారంభమయింది. 'చిండియా' అనే భావన బాగా ప్రాచుర్యం పొందింది. అయితే ఇండియా ప్రజాస్వామిక సంప్రదాయాలు, బహుళత్వవాద విలువల కారణంగా జపాన్, ఉత్తర అమెరికా, యూరోపియన్ దేశాల ప్రభుత్వాల, ప్రజల, మదుపుదారుల మద్దతును విశేషంగా పొందింది. అయితే ఇప్పుడు పహల్గాం ఉగ్రదాడి, దానికి మన ప్రభుత్వ ప్రతిస్పందన ఫలితంగా భారత్, పాకిస్థాన్‌ల గురించి కలిపికట్టుగా మాట్లాడడం మళ్లీ ప్రారంభమయింది. భారత్ సమున్నతిని తక్కువ చేసే విధంగా హైఫనేషన్‌ను మళ్లీ ఉపయోగిస్తున్నారు. భారత్, పాకిస్థాన్ అని విడివిడిగా కాకుండా భారత్%-%పాకిస్థాన్ అని ప్రస్తావిస్తున్నారు! భారత్, పాకిస్థాన్‌లు సమ స్థాయి దేశాలు అన్నట్టుగా డోనాల్డ్ ట్రంప్ స్పష్టాతి స్పష్టంగా మాట్లాడటం ప్రారంభించారు ఆ రెండూ 'గొప్ప' దేశాలనీ, రెండిటితోను తనకు మంచి సంబంధాలు ఉన్నాయనీ, కాల్పుల విరమణకు ఇరు దేశాల నాయకులను ఒప్పించానని, సరైన తీరులో ఉంటే వాణిజ్యం కొనసాగిస్తానని చెప్పానని ట్రంప్ వెల్లడించారు. పుండు మీద కారం చల్లినట్లగా కశ్మీర్‌పై 'వెయ్యి' సంవత్సరాలుగా జరుగుతున్న యుద్ధం విషయమై రెండు దేశాల మధ్య రాజీ కుదిర్చేందుకు మధ్యవర్తిత్వం నెరపేందుకు తాను సిద్ధంగా ఉన్నానని ట్రంప్ తెలిపారు. ట్రంప్ వాచాలుడు, అహంకారి, చంచల స్వభావి. అయితే ప్రపంచ అతి సంపన్న, మహాశక్తిమంతమైన దేశానికి అధ్యక్షుడు. ఆ దేశంతో మనకు కీలకమైన ఆర్థిక, రాజకీయ సంబంధాలు ఉన్నాయి. కనుక ఆయన మాటలు ఎంత ఆషామాషీగా ఉన్నప్పటికీ మనం గంభీరంగా వినాలి. వాటిపై ఆలోచించాలి. అయితే అంతర్జాతీయ మీడియా జగత్తులో భారత్, పాకిస్థాన్‌లను హైఫన్ (భారత్%-%పాకిస్థాన్)తో ప్రస్తావించడాన్ని ఉపేక్షించకూడదు. ఈ నెల 10వ తేదీన భారత్, పాకిస్థాన్‌ల మధ్య చెలరేగుతున్న ఘర్షణల నేపథ్యంపై 'ఫైనాన్సియల్ టైమ్స్' ఒక విపుల కథనాన్ని ప్రచురించింది. దాని శీర్షిక : '%ుషీ తీవశ్రీఅస్త్రఆశీబం ర్‌తీశీఅస్త్రఎవఅ ఎశ్రీఖంష్ట్ర%' ప్రస్తావిత ఇద్దరు వ్యక్తులు అసీమ్ మునీర్, నరేంద్ర మోదీ! తమ పౌరులకు మెరుగైన జీవన స్థితిగతులను సమకూర్చడంలో పాకిస్థాన్ కంటే ఇండియా అన్ని విధాల ఉన్నతస్థాయిలో ఉందనడంలో సందేహం లేదు. అయినప్పటికీ మనకు మనం ఒక ప్రశ్న వేసుకునితీరాలి: ఇటీవలి సంవత్సరాలలో మనం తిరోగమించలేదూ? అమెరికా పూర్వ అధ్యక్షులు జార్జి బుష్, బరాక్ ఒబామా, జో బైడెన్ ఎప్పుడైనా భారత్, పాకిస్థాన్‌లను జోడించి ప్రస్తావించారా? కశ్మీర్ వివాదంలో మధ్యవర్తిత్వం నెరపుతామని ప్రతిపాదించారా? మన్మోహన్‌సింగ్, నరసింహారావు, రాజీవ్‌గాంధీ, దేవెగౌడ లేదా అటల్ బిహారి వాజపేయిలలో ఎవరినైనా %=వశ్రీఅస్త్రఆశీబం ర్‌తీశీఅస్త్రమ్ఖఅ%' అని ఫైనాన్సియల్ టైమ్స్ ఎప్పుడైనా ప్రస్తావించిందా? నిజానికి ఇండియా గత దశాబ్దంలో తిరోగమించిందని ఒక చరిత్రకారుడుగా, ఒక పౌరుడుగా నేను సునిశ్చితంగా వాదిస్తాను. ఇప్పటికీ మనం జాతీయ స్థాయిలోను, రాష్ట్రాల స్థాయిలోను ఎన్నికలను క్రమబద్ధంగా నిర్వహిస్తున్నాము.

అయితే ఆ ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా, సక్రమంగా జరుగుతున్నాయా అనే విషయమై న్యాయసమ్మతమైన సంశయాలు ఉన్నాయి. మీడియా చాలవరకు ప్రభుత్వ ప్రచారానికి ఒక ప్రధాన ఆలంబనగా ఉయోగపడుతోంది. రెగ్యులేటరీ, దర్యాప్తు సంస్థలు అధికార పక్షానికి అనుకూలంగా వ్యవహరిస్తున్నాయి. ప్రతిపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాల గవర్నర్లు జాతీయ పాలక పక్షానికి అనుకూలంగా ఉంటూ సమాఖ్య వ్యవస్థను బలహీనపరుస్తున్నారు. ప్రధానమంత్రి వ్యక్తిపూజ బ్రహ్మాండంగా వర్ధిల్లుతోంది%-% ప్రజల సొమ్ముతో సుమా! ఈ ఆరాధనా భావం మన ప్రజాస్వామ్య ప్రమాణాలను మరింతగా భ్రష్టుపరిచింది. మన ప్రజాస్వామ్యం అంతకంతకూ మరింత లోపభూయిష్టమవుతోంది. మన లౌకికవాద, బహుళత్వవాద విలువలపై దాడులు తీవ్రమవుతున్నాయి. ఇటీవల పాకిస్థాన్‌తో సంఘర్షణ సమయంలో అధికారప్రతినిధిగా ఒక ముస్లిం మహిళా సైనికాధికారిని నియమించడంలో ఉన్న ప్రతీకాత్మక విలువ, ఒక సీనియర్ బీజేపీ నాయకుడు ఆమెను అగౌరవపరుస్తూ చేసిన వ్యాఖ్యలతో, వ్యర్థమైపోయింది. ఇటీవలి సంవత్సరాలలో నోయిడా మీడియా, హిందూత్వవాదులు ఉద్ధృతం చేసిన ముస్లిం వ్యతిరేక విష ప్రచారం రాబోయే నెలల్లో తగ్గిపోతుందో లేదో వేచి చూడవలసి ఉంది.

### దాన్యం కొనుగోలు కేంద్రాల్లో గన్నీ బ్యాగులు, లారీల

# కొరతను నివారించి కొనుగోలును పూర్తి చేయాలి

**రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి సిరిపురం దాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన**

**రామన్నపేట మే 17 నవభారత్**

దాన్యం కొనుగోలు కేంద్రాల్లో గన్నీ బ్యాగులు, లారీల కొరతను నివారించి కొనుగోలును వేగవంతం చేసి పూర్తి చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి ప్రభుత్వ యంత్రాంగాన్ని డిమాండ్ చేశారు. సిరిపురం గ్రామంలో సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో దాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి అనంతరం రైతులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకొని మాట్లాడుతూ సిరిపురం కొనుగోలు కేంద్రంలో గన్నీ బ్యాగుల కొరతతో రెండు రోజులు కాంటాలు ఆగాయని దీని మూలంగా హమాలీలు కూడా పని దొరకక ఖాళీగా ఉండాల్సివాస్తుందని అన్నారు. 10వేల గన్నీ బ్యాగులు కావాలంటే కేవలం 5వేల బ్యాగులు మాత్రమే పంపుతున్నారని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో దాన్యం పోసి రెండు నెలలు కావస్తున్నా ఇప్పటికీ పూర్తి కాకపోవడంతో పట్టాల కిరాయి పెరిగి, వర్షాలకు దాన్యం నానీ రైతులు ఆర్థికంగా నష్టపోవాల్సి వస్తుందన్నారు. కొనుగోలు కేంద్రానికి ఒకే లారీ రావడంతో కొనుగోలు ఆలస్యమవుతుందని అదనంగా లారీ పంపి మార్కెట్ అయిపోయిన దగ్గర హమాలీలనుదాన్యం నిల్వ ఉన్న దగ్గర ఉపయోగించుకోవాలని నిర్వాహకులను కోరారు. లోడ్



చేసిన లారీని 12గంటల్లో అన్లోడ్ చేసి కాంటా పడిన రైతులకు 48 గంటల్లో ఖాతాల్లో డబ్బులు వేయాలని డిమాండ్ చేశారు.వాతావరణం మార్పులను దృష్టిలో పెట్టుకొని వెంటనే పై అధికారులు దృష్టిలో పెట్టుకొని కొనుగోలును వేగవంతం చేసి,పూర్తి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి అంబటి మల్లారెడ్డి.మాజీ ఎంపీటీసీ బడుగు రమేష్,రైతు సంఘం నాయకులు అంబటి సురేందర్ రెడ్డి, దోమలపల్లి నర్సింహా, దాడి మల్లారెడ్డి, కునూరు గణేష్, బైరెడ్డి మల్లారెడ్డి, అంబటి యాదిరెడ్డి, మార్త భూపాల్, రైతు ఎగ్గే మల్లయ్య పాల్గొన్నారు.

## ఇళ్ళు కోల్పోయిన గిరిజనులకు

### జమాల్ ఖాన్ నిర్మాణ సామాగ్రి అందజేత







**( చింతూరు,నవభారత్,మే17 )**

వేర్వేరు ప్రమాదాల్లో ఇళ్ళు కోల్పోయిన రెండు గిరిజన కుటుంబాలకు,శనివారం ప్రముఖ ఆయుర్వేద వైద్యులు, జెకెసిటి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు మహమ్మద్ జమాల్ ఖాన్ ఇంటి నిర్మాణ సామగ్రి సిమెంటు రేకులు, ఇనుప గొట్టాలను వితరణగా అందజేశారు. మండలంలోని బండారుగూడెం గ్రామానికి చెందిన సవలం.శేఖర్, చట్టి గ్రామం, గంగానమ్మ గుంపుకు చెందిన మోసం.నారాయణ నిరుపేదలు. అయితే వీరి ఇళ్ళు గత ఏడాది గోదావరి వరదల సమయంలో భారి వర్షాలకు దెబ్బతిన్నాయి. తిరిగి నిర్మించుకునే స్తోమత లేక వారు పూరి పాకల్లో తలదాచు కుంటున్నారు. ఈ నేపథ్యంలో బాధిత కుటుంబాల వారు ఇటివల జమాల్ ఖాన్ ను కలిసి, తమ పరిస్థితిని వివరించి, సహాయాన్ని అర్జించారు. స్పందించిన జమాల్ ఖాన్ బాధిత రెండు కుటుంబాల వారికి ఒక్కొక్కరి 10 సిమెంట్ రేకులు, 10 ఇనుప గొట్టాలను అందించారు.ఈ కార్యక్రమంలో జెకెసిటి సభ్యులు సమీర్, అబ్దుల్ వహీద్, మాజీ సర్పంచ్ సోడి.శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎండి.జహంగీర్, మార్కెట్ కమిటీ సభ్యులు పి.సాల్మన్ రాజు, తుర్రం.చిన ముత్తయ్య, అనిగి.చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ పొట్ట రాజులు పరామర్శించిన తాటి



**నవభారత్ అశ్వారావుపేట మే 17**

భద్రాద్రికొత్తగూడెం అశ్వారావుపేట నియోజకవర్గం వినాయకపురం మాజీ సర్పంచ్ పొట్ట రాజులు ప్రమాదవశాత్తు కంటికి గాయం కాగా ఆసుపత్రిలో వైద్యం చేపించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న వారిని పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూర్గంపహాడ్ అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర మాజీ ట్రైకార్ చైర్మన్ తాటి వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ అంకిత మల్లికార్జున రావు తాటి రవికుమార్ మైలవరం మళ్లీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాపూశాత్తు కరెంట్ షాక్ తో మృతి చెందిన వారి పార్దివా దేహానికి నివాళర్పించిన అశ్వారావుపేట నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు





**నవభారత్ అశ్వారావుపేట మే 17**

భద్రాద్రికొత్తగూడెం అశ్వారావుపేట నియోజకవర్గం వినాయకపురం గ్రామం లో బి.ఆర్.ఎస్ పార్టీ కార్యకర్త వేల్పుల కిషోర్ భార్య వేల్పుల రూపా నిన్న సాయంత్రం ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తో మృతి చెందినారు వారి పార్థీవ దేహానికి నివాళి అర్పించిన అశ్వారావుపేట నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు శ్రీమతి వగ్గెల పూజ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల సెక్రెటరీ జజ్జూరి వెంకన్నబాబు సీనియర్ నాయకులు మందపాటి మోహనరెడ్డి బిర్రంవెంకటేశ్వర రావు, అశ్వారావుపేట టౌన్ ప్రెసిడెంట్ సత్యవరపు సంపూర్ణ, తుంపాటి రమేష్, యువజన నాయకులు తగరం హరి మహ్మద్ అమీర్ తదితరులు పాల్గొనారు.

# పార్థివదేహానికి నివాళులర్పించిన తాటి



**నవభారత్ అశ్వారావుపేట మే 17**

భద్రాద్రికొత్తగూడెం అశ్వారావుపేట నియోజకవర్గం వినాయకపురం గ్రామంలో బి.ఆర్.ఎస్ పార్టీ కార్యకర్త వేల్పుల కిషోర్ భార్య వేల్పుల రూపా నిన్న సాయంత్రం ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తో మృతి చెందినారు వారి పార్థీవదేహానికి పూలమాల వేసి నివాళి అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూర్గంపహాడ్ అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర మాజీ ట్రైకార్ చైర్మన్ తాటి వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి అంకిత మల్లికార్జున రావు బెల్లం వెంకటేశ్వరరావు జక్కుల రాంబాబు మైలవరపు మల్లి తదితరులు పాల్గొన్నారు..

## మా ఊరిలో ఎన్నో ఏళ్ళ నుంచి మంచినీటి సమస్య ఉంది





**నవభారత్ అశ్వారావుపేట మే 17.2025**

భద్రాద్రికొత్తగూడెం అశ్వారావుపేట నియోజకవర్గం శాసనసభ్యులు జారే ఆదినారాయణ ద్రుష్టి కీ తీసుకువెళ్లగా సింగల్ పేస్ బోర్,మోటారు వేయించిన్నరు మంచినీటి సమస్య తీర్చిన%శీ%దుకు గ్రామస్థులు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ప్రత్యేక ధన్యవాదములు తెలిపినారుఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు మహిళ కాంగ్రెస్ నాయకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు


## చోళ్ళ బొజ్జిరెడ్డికి ఎస్టీ కమిషన్ చైర్మన్

# పదవి నిజాయితీకి పట్టం

### – : జనసేన అధ్యక్షులు ములకాల సాయి కృష్ణ

( చింతూరు,నవభారత్,మే 17 )

చోళ్ళ.బొజ్జిరెడ్డికి ఎస్టీ కమిషన్ చైర్మన్ పదవి దక్కటం నిజాయితీకి పట్టం కట్టినట్లే అవుతుందని, జనసేనపార్టీ వి.ఆర్.పురం మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ గా నియమితులైన చోళ్ళ.బొజ్జిరెడ్డి ని శనివారం రంపచోడవరంలోని ఆయన నివాసంలో వి.ఆర్.పురం జనసేన మండల అధ్యక్షులు ములకాల.సాయికృష్ణ మర్యాద పూర్వకంగా కలిసి, ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సాయికృష్ణ మాట్లాడారు. చోళ్ళ.బొజ్జిరెడ్డి గత 20 ఏళ్ళుగా భారతీయ జనతా పార్టీకి ఎన్నో సేవలు అందించారని, వారి సేవలు, వారి నిజాయితీకి కూటమి ప్రభుత్వం అద్భుతమైన అవకాశం కల్పించింపు లభిస్తుందని చెప్పటానికి బొజ్జిరెడ్డి నిదర్శనం అని సాయికృష్ణ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కూనవరం మండల అధ్యక్షుడు దాసరి.నరేంద్ర కుమార్,ఎటపాక మండల అధ్యక్షులు మారాసు.గంగాధర్, మారేడుమిల్లి మండల



అధ్యక్షులు మళ్ల.దుర్గాప్రసాద్, దేవీపట్నం మండల అధ్యక్షులు చారపు.వెంకటరాయుడు, శ్రీరామ్,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## లాయర్ కూతురు జడ్జి అయిన సందర్భంగా గణ సన్మానం

నవభారత్ పాల్వంచ మే 17.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో శనివారం పాల్వంచ బస్టాండ్ ఏరియాలో సన్మాన కార్యక్రమం చేపట్టారు.లాయరు కాటూరి సంజీవరావు కూతురు కాటూరి బిందు జడ్జిగా ప్రమోట్ అయిన సందర్భంగా షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్ శాలువా కప్పి పూల మాలలతో ఘనంగా సన్మాన%శీ% నిర్వహించారు.ఈ సందర్భంగా బొమ్మెర శ్రీనివాస్ మాట్లాడుతూ ఇటువంటి విజయాలు మరెన్నో అధిరోహించాలని ప్రశంసించారు. మారుమూల ప్రాంతంలో పుట్టి పెరిగి పట్టుదలతో ఉన్నత చదువులు చదువి ఎంతోమందికి ఆదర్శవంతంగా నిలిచినందుకు మీకు మీ కన్న తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చదలవాడ సూరి,గోడ్ల మోహన్ రావు, సలిగంటి కొమరయ్య,శివ, తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా అభివృద్ధికి సహకరించాలి

### కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు.



నవభారత్ పాల్వంచ మే 17.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం సహకరించాలని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. జిల్లాలో విద్యుత్ ఉప కేంద్రాలు, కార్యాలయాల శంకుస్థాపన మరియు హై లెవెల్ బ్రిడ్జిల ప్రారంభోత్సవ శనివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి బట్టి విక్రమార్క మల్లు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐ డి ఓ సి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సభలో కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ. జిల్లాను అభివృద్ధి పదంలో నిలిపేందుకుగాను ముఖ్యమంత్రి మరియు ఉప ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. కొత్తగూడెం జిల్లా అన్ని వనరులు పుష్కలంగా ఉన్నాయని జిల్లాను రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిపేందుకు గాను పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టవలసి ఉన్నదని వాటిని ఉప ముఖ్యమంత్రి కి వివరించారు. జిల్లాలో అటవీ భూమి అధికంగా ఉందని, పర్యాటకంగా అభివృద్ధిపరిచేందుకుగాను జిల్లాలో జూ పార్క్ ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లాలో ఎయిర్పోర్ట్ నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అదేవిధంగా జిల్లాలో పాస్ పోర్ట్ ఆఫీస్, ముర్రేడు వాగు రిటర్నింగ్ వాళ్ల నిర్మాణం, కొత్తగూడెంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ మంజూరు చేయాలని ఉప ముఖ్యమంత్రిని కోరారు. తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్ద క్రీడా మైదానం జిల్లాలో 25 ఎకరాలలో ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. జిల్లాలో ఉన్నటువంటి పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని , కేటీపీఎస్ లో ఉన్నటువంటి 24 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులైజేషన్ చేయాలని మిగతా కార్మికులకు ఐడి కార్డులు అందజేయాలని ఆయన కోరారు. రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ ప్రభుత్వం ప్రజలకు పలు సంక్షేమ కార్యక్రమాలు అందిస్తుందని, వాటితోపాటు జిల్లా అభివృద్ధికి అవసరమైన అన్ని కార్యక్రమాలు చేపట్టాలని ఉప ముఖ్యమంత్రిని కోరారు.

## కొత్తగూడెంలో విమానాశ్రయ ఏర్పాటుకు కృషి చేస్తా.

**ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి.**

నవభారత్ పాల్వంచ మే 17.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శనివారం పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఉప ముఖ్యమంత్రి విద్యుత్ శాఖ మంత్రి బట్టి విక్రమార్క మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు లతో కలిసి ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ తర్వాత రెండో అతిపెద్ద పారిశ్రామిక కేంద్రమైన కొత్తగూడెంలో విమానాశ్రయ ఏర్పాటు కోసం కేంద్రస్థాయిలో కృషి చేస్తున్నట్లు ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాంరెడ్డి అన్నారు. గతంలో కేంద్ర విమానాయన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుని పలుమార్లు కలిశామని, ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా.. నుంచి కేంద్ర ప్రత్యేక బృందం కూడా వచ్చి సర్వే చేసిందని గుర్తు చేశారు. ఇక్కడి కలెక్టర్.. కేంద్రానికి ఓ రిపోర్ట్ కూడా ఇవ్వబోతున్నారని అన్నారు. అలాగే.. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు సంబంధించిన ముగ్గురు మంత్రులు ఉన్నారని, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల అభివృద్ధికి వారు రాష్ట్రంలో మిగతా జిల్లాలన్నింటీ కంటే ఎక్కువ నిధులు ఇక్కడికి తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నారని వివరించారు.






## యంగ్ డైనమిక్ యువనేత దొంతి ఆవియుక్త్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

నర్సంపేట నవభారత్ మే 18 కృష్ణ

యంగ్ అండ్ డైనమిక్ యువనేత దొంతి ఆవియుక్త్ రెడ్డి ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లి నేడు స్వదేశానికి తిరిగి వచ్చిన సందర్భంగా శంషాబాద్ లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ నందు ఘన స్వాగతం పలికిన నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు.

# వికసించిన దళిత విద్యా కుసుమం

### రాష్ట్రంలో జూనియర్ సివిల్ జడ్జిగా సెలెక్ట్ అయిన కాటూరి బిందు.
### దండోరా శ్రీను ఆధ్వర్యంలో జూనియర్ సివిల్ జడ్జి కాటూరి బిందుకు ఘన సన్మానం.



నవభారత్ పాల్వంచ మే 17

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం దంతెలబోర మారుమూల గ్రామానికి చెందిన దళిత జాతి ముద్దుబిడ్డ కాటూరి బిందు తెలంగాణ రాష్ట్రంలో జూనియర్ సివిల్ జడ్జిగా సెలెక్ట్ అయిన సందర్భంగా శనివారం పాల్వంచ తన తండ్రి న్యాయవాది కాటూరి సంజీవరావు ఆఫీస్ నందు దండోరా శ్రీను ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో దండోరా శ్రీను , ఎస్ కే భాషా, గోడ్ల మోహన్ రావు, గొడ్డు గోర్ల నాగరాజు నేటి కేసరి డిస్టిక్ స్టాపర్, పూలదండలు, శాలువాలతో సత్కరించి అంబేద్కర్ మేమెంటును అందించారు.ఈ సందర్భంగా దండోరా శ్రీను మాట్లాడుతూ కాటూరి సంజీవరావు అన్న ఎంతో కష్టపడి తను లాయర్ వృత్తిలో ఉంటూ తన కూతుర్ని ఉన్నత విద్యాబుద్ధులు నేర్పించి ఈరోజు జిల్లా సివిల్ జడ్జి గా ఉద్యోగం పొందుటకు తను చేసిన కృషికి సంజీవరావుని అభినందించారు అలాగే తన తండ్రి ఆశయ సాధనకు నిర్విరామంగా కృషి సల్పి బడుగు బలహీన దళిత జాతి నుండి ఒక ఆణిముత్యముగా ఉన్నతమైన న్యాయమూర్తి పదవిని అధిరోహించబోతున్న సందర్భంగా కాటూరి బిందుకు అభినందనలు తెలియజేసి ఆశీర్వచనములు పలికినారు ఈ సందర్భంగా నాగరాజు నేటి కేసరి రిపోర్టర్ మాట్లాడుతూ న్యాయవ్యవస్థకు వన్నె తెచ్చే విధంగా అనేకులకు ఆదర్శప్రాయంగా నీ వృత్తి ధర్మాన్ని నిర్వర్తించాలని అభినందించి ఆశీర్వదించడం జరిగింది. అనంతరం షెడ్యూల్ కులాల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్ మరియు చదలవాడ సూరి తదితరులు పాల్గొని జూనియర్ సివిల్ జడ్జిగా ఎన్నికైన కాటూరి బిందు ను మరియు ఆమె తండ్రి కాటూరి సంజీవరావు వారిని ఘనంగా సన్మానించడం జరిగినది అని ఈ సందర్భంగా తెలియజేశారు.

## జనాకర్షణ ప్రదేశం లో మోడల్ ఇల్లు నిర్మించాలి

### చిన్నకోడూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్



నవభారత్ నియోజకవర్గ ప్రతినిధి మే 17

మండల కేంద్రం లో నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ ఇల్లు ను విశాలమైన ప్రదేశం లో జనకర్షణ ప్రాంతం లో నిర్మించాలని చిన్నకోడూరు మండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ అధికారులను కోరారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా చేపట్టిన నీరు పేద కుటుంబనీకి పక్క ఇందిరమ్మ ఇల్లు అనే ఉద్దేశ్యంతో రాష్ట్ర వ్యాప్తంగా మొదటగా అన్ని మండల కేంద్రాలలో ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించడం జరిగిందన్నారు అందులో భాగంగా చిన్నకోడూరు మండల కేంద్రం లో నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ హౌస్ స్థలం ఎంపికలో గతంలో కేటాయించిన ఐకేపీ కార్యాలయ వెనుక భాగంలో కాకుండా దానిని వెంటనే నిలిపివేసి తహసీల్దార్ ఆఫీస్ ముందు భాగం లో విశాలంగా జనకర్షణ ప్రదేశం లో నిర్మించాలనీ మండల కాంగ్రెస్ పార్టీ పక్షణ ఇట్టి విషయాన్నీ నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరీ కృష్ణ గారి ద్రుష్టి కి తీసుకువెళితే వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి స్థలం కేటాయించాలని తెలియజేయడం జరిగింది అంతేకాకుండా నియోజకవర్గ ఇంచార్జ్ ఆదేశాల తో మండల కాంగ్రెస్ టీం మరియు అధికారుల తో కలిసి ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మించే ప్రాంతాన్ని పర్శిలించడం జరిగింది ఈ కార్యక్రమం లో అధికారులు ఎంపీడీఓ జనార్దన్, హౌసింగ్ %ఎవ% శంకర్, కాంగ్రెస్ పార్టీ మండల ఉప అధ్యక్షులు సందబోయిన పర్శరాం యాదవ్, %ఎ౩% సెల్ జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేష్,యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు ఉడుతా జయంత్, మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తిని గణేష్, యూత్ కాంగ్రెస్ తాజా ఉప అధ్యక్షులు ఉడుత ప్రశాంత్, నాయకులు మాసం శేషు, మంద శ్రీకాంత్, అనుపటి విజయ్ కుమార్, గాజుల రవి తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ సంస్థాగత ఎన్నికల సన్నాహక సమావేశం



నర్సంపేట నవభార త్ మే 18 కృష్ణ

నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ స్థాయి (నెక్కొండ,చెన్నారావుపేట,ఖానాపురం) సంస్థాగత ఎన్నికల సన్నాహక సమావేశం నెక్కొండ పట్టణ కేంద్రంలోని మహేశ్వరి గార్డెన్ లో నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణం చేసేందుకు ,అలాగే నూతన కమిటీలను ఏర్పాటు చేసి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకుగాను ఈ సన్నాహక సమావేశం ఏర్పాటు చేయనైనది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా దొంతి మాధవ రెడ్డి, నర్సంపేట శాసన సభ్యులు ,వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ,నియోజకవర్గ పరిశీలకులు, పిసిసి అధికార ప్రతినిధి మేడి రవిచంద్ర ఇట్టి సమావేశానికి హాజరై దిశ నిర్దేశం చేయనున్నారు కావున లినెక్కొండ,చెన్నారావుపేట,ఖానాపురం మండలాలలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు,యువజన కాంగ్రెస్ , మహిళా కాంగ్రెస్, కిసాన్ సెల్, ఓబీసీ సెల్, ఎస్సీ సెల్, ఎస్టీసెల్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, సోషల్ మీడియా వారియర్స్,కార్యకర్తలు అభిమానులు హాజరై విజయవంతం చేయగలరని మనవిపెండ్యాల హరిప్రసాద్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,నెక్కొండ.

నవభారత్
జాతీయ తెలుగు దినపత్రిక



# పరిసర గ్రామాల ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి


( చింతూరు,నవభారత్,మే 17 )

పరిసర గ్రామాల ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని, రేఖపల్లి సర్పంచ్ పూనెం.సరోజని సూచించారు. శనివారం వి.ఆర్.పురం మండలం, రేఖపల్లి జంక్షన్ రోడ్ వద్ద ప్రజల సౌకర్యార్థం,గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. స్థానిక సర్పంచ్ పూనెం.సరోజిని చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ప్రజలు చలివంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ప్రతీ రోజు మారుమూల గ్రామాల నుండి వివిధ పనుల కోసం మండల కేంద్రానికి వచ్చే ప్రజలు తీవ్ర తాగునీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నారని గుర్తించి, బాట సారుల దాహార్తిని తీర్చటం కోసం చలివేంద్రం ఏర్పాటు చేయటం జరిగిందని ఆమె చెప్పారు. కార్యక్రమంలో శ్రీరామగిరి సర్పంచ్, సిపిఎం మండల కార్యాదర్శి పులి.సంతోష్ కుమార్, పెద్దమట్టపల్లి ఎంపిటిసి పూనెం.ప్రదీప్




కుమార్, ఇఒపిఆర్డి శ్రీకాంత్ రెడ్డి, గ్రామ పంచాయతీ కార్యాదర్శి దుర్గాప్రసాద్, సిపిఎం జిల్లా కమిటి సభ్యులు సోయం.చిన్నబాబు,పిసా కమిటి సభ్యులు సారా.పాండురాజు, కార్యాదర్శి సూరి, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మీ సేవ ఆపరేటర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా బత్తుల జీవన్ ప్రసాద్




నవభారత్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మంచాల శేఖర్ మే 17

తెలంగాణ మీసేవ ఆపరేటర్ అసోసియేషన్ పదవ వార్షికోత్సవ సందర్భంగా శనివారం శామీర్ పేట్ లోని ఓ రెస్టారెంట్ లో రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు రాఘవేంద్రరావు ఆధ్వర్యంలో నూతన రాష్ట్ర కమిటీని ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా బత్తుల జీవన్ ప్రసాద్, జనరల్ సెక్రెటరీ కొత్త కిరణ్ కుమార్, కోశాధికారి గొట్టిపర్తి శ్రీకాంత్, వీరితోపాటు పాలకవర్గం ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన కార్యవర్గానికి, రాష్ట్ర సంఘ నాయకులకు శాలువతో సత్కరించి సేల్డు మెమోంటో ప్రశాంత పత్రం అందజేశారు. అనంతరం నూతన కమిటీ అధ్యక్షుడు జీవన్ ప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ మీసేవ ఆపరేటర్స్ కు ఉన్న సమస్యలు మీసేవ కేంద్రానికి మరికొన్ని సర్వీస్ సేవలను అందుబాటులోకి వచ్చే విధంగా ప్రభుత్వంతో మాట్లాడి మన సమస్యకు పరిష్కారం చూపే విధంగా ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. మీసేవ ఆపరేటర్లు కమిషన్ బేసిక్ తో మీ సేవలు నడిపిస్తూ ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ సమస్యను కూడా రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి సమస్యకు ప్రతన్యాయ మార్గం చూస్తానన్నారు. తెలంగాణ మీసేవ ఆపరేటర్స్ అసోసియేషన్ లో ఉన్న ప్రతి ఒక్కరు. కుటుంబ సభ్యులు పెద్ద చిన్న అనే భేద అభిప్రాయాలు లేకుండా సమస్య పరిష్కారానికి కృషి చేయాలని ఆయన కోరారు. నా దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కారం చూపే విధంగా కృషి చేస్తానని ఆయన అన్నారు.

# రాష్ట్ర అభివృద్ధిని అందుకునే శక్తి దేశంలో ఏ రాష్ట్రానికి లేదు

– డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు.




నవభారత్ పాల్వంచ మే 17.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ, కొత్తగూడెంలో పలు విద్యుత్ సబ్స్టేషన్లకు శనివారం శంకుస్థాపన చేసిన అనంతరం కొత్తగూడెం కలెక్టరేట్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ పదేళ్ల ఫామ్ హౌస్ లో పడుకొని, ప్రజల సొమ్ము దుబారా చేసి ప్రస్తుతం రాష్ట్ర ఎదుగుదల చూడలేక అడ్డగోలుగా మాట్లాడే వారికి అభివృద్ధి తోనే సమాధానం చెబుతాం అని అన్నారు.గిరిజనులు ఆత్మగౌరవంతో బతికేలా, అడవి నష్టపోకుండా ఉండేలా ఇందిరా సౌర జలవికాసాన్ని ప్రారంభిస్తున్నాం.. గిరిజనులపై ఒక్క రూపాయి భారం లేకుండా ఈ పథకం కోసం 12,500 కోట్లు ఖర్చు చేయబోతున్నాం.ఉమ్మడి రాష్ట్ర చరిత్రలోనే లేనంత విద్యుత్ డిమాండ్ వచ్చినప్పటికీ చిన్న అంతరాయం లేకుండా రికార్డు స్థాయిలో విద్యుత్ సరఫరా చేశాము.. ఈ రాష్ట్రంలో కరెంటు తెచ్చిందే కాంగ్రెస్ కెసిఆర్ తెచ్చింది లేదు ..ఇచ్చింది లేదు. ప్రాజెక్టుల నుంచి సాగునీటి కాలువలకు భూ సేకరణ చేస్తాం.. కాలువలు లేకుండా ప్రాజెక్టులు కట్టిన వృధా అని ఈ సందర్భంగా తెలియజేశారు.రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర అభివృద్ధి కోసం ప్రజా ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పక్కా ప్రణాళికతో ముందుకు పోతోంది అని గోదావరి నదిపై నావిగేషన్ కు అధ్యయనం చేయిస్తాం అని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

# రాష్ట్రంలో జూనియర్ సివిల్ జడ్జిగా సెలెక్ట్ అయిన కాటూరి బిందు ఘన సన్మానం



నవభారత్ పాల్వంచ మే 17.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం దంతెలబోర గ్రామానికి చెందిన కాటూరి బిందు తెలంగాణ రాష్ట్రంలో జూనియర్ సివిల్ జడ్జిగా సెలెక్ట్ అయిన సందర్భంగా శనివారం పాల్వంచ తన తండ్రి న్యాయవాది కాటూరి సంజీవరావు ఆఫీస్ నందు ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముందుగా ఎం.ఆర్.పి.ఎస్ సీనియర్ నాయకులు కొత్తపల్లి సోమయ్య , గంగపురి శ్రీను, వంగూరి రాంమూర్తి ,మిర్యాల వెంకటేశ్వర్లు, నందిగామ జయరాజు, కటుకూరి శేఖర్ బాబు, కొత్తపల్లి రవి సన్మానించడం జరిగింది. అనంతరం దండోరా శ్రీను, ఎస్ కే భాషా, గోడ్ల మోహన్ రావు, గొడ్డు గొర్ల నాగరాజు నేటి కేసరి జిల్లా స్టాపర్, పూలదండలు, శాలువాలతో సత్కరించి అంబేద్కర్ మేమెంటును అందించారు. అనంతరం షెడ్యూల్ కులాల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్ మరియు చదలవాడ సూరి రిపోర్టర్ తదితరులు పాల్గొని జూనియర్ సివిల్ జడ్జిగా ఎన్నికైన కాటూరి బిందు ను మరియు ఆమె తండ్రి కాటూరి సంజీవరావు ని ఘనంగా సన్మానించడం జరిగినది.

# నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ సంస్థాగత సన్నాహక ఎన్నికల సమావేశం



నర్సంపేట నవభారత్ మే 18 కృష్ణ

నర్సంపేట నియోజకవర్గం పరిధిలోని ఖానాపురం చెనరావుపేట నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ సంస్థాగత ఎన్నికల సన్నాహక సమావేశం నెక్కొండ పట్టణంలోని శనివారం మహేశ్వరి గార్డెన్ లో జరిగింది.ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి,పీసీసీ పరిశీలకులు,ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్, మేడి రవిచంద్ర, డీసీసీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలను శ్రమను పార్టీ గుర్తిస్తుందని, పార్టీ నాయకులు, కార్యకర్తల ఏకాభిప్రాయంతోనే స్థానిక సంస్థల ఎన్నికలలో అభ్యర్థులకు టికెట్లు అని ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి స్పష్టం చేశారు.ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్ మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే నర్సంపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలంగా,ఏకతాటిపై ఉందని అన్నారు.డీసీసీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో మాధవ రెడ్డి సీనియర్ నాయకులు అని వారికీ అధిష్ఠానం తగిన స్థానం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.పార్టీ పదవులు చేపట్టిన వారు కార్యకర్తలను సమన్వయం, నాయకులను సమన్వయం చేసుకొని మరింత మెరుగ్గా పని చేయాలని కోరారు.కార్యక్రమంలో పీసీసీ మెంబర్ సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, నర్సంపేట మార్కెట్ ఛైర్మెన్ పాలాయి శ్రీనివాస్, నెక్కొండ మార్కెట్ ఛైర్మెన్ రావుల హరీష్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు దేవేందర్ రావు, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు పార్వతమ్మ, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి, మండల అధ్యక్షులు బక్కి అశోక్, గోపాల్ నాయక్, హరిబాబు, పీఏసీఎస్ ఛైర్మెన్లు దామోదర్ రెడ్డి, రమణా రెడ్డి, నెక్కొండ పట్టణ అధ్యక్షుడు హరిబాబు, మొదలగు బ్లాక్ పరిధి మండలాల నాయకులు మహిళా కాంగ్రెస్ అన్ని గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి అండగా నాయి బ్రాహ్మణ సేవ సంఘం

నవభారత్ తొగుట మే 17

తొగుట మండలంలో మరణించినటువంటి మాచర్ల సతీష్ %ం/శీ% యాదగిరి కుటుంబానికి తొగుట నాయి బ్రాహ్మణ సేవ సంఘం తరపున 50 కిలోల బియ్యం మరియు 1100 రూపాయలు ఆర్థిక సహాయంగా వారి కుటుంబానికి అందజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నవారు తొగుట మండల అధ్యక్షులు పయ్యావుల శ్రీనివాస్, తొగుట గ్రామ అధ్యక్షులు పయ్యావుల కరుణాకర్, సిద్దిపేట జిల్లా సహాయ ప్రధాన కార్యదర్శులు దుర్వాస హరీష్, పయ్యావుల సాయికిరణ్, తొగుట గ్రామ నాయి బ్రాహ్మణులు అనిల్, శంకర్, రాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

## అన్నదాతల అవగాహన సదస్సు



నర్సంపేట నవభారత్ మే 18 కృష్ణ

నర్సంపేట మండలం గురజాల గ్రామంలో రైతు వేదికలో జరిగిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అన్నదాతల అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న నర్సంపేట శాసనసభ్యులు దొంతి. మాధవ రెడ్డి కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి. శ్రీనివాస్ వ్యవసాయ శాస్త్రవేత్తలు. వ్యవసాయ అధికారులు. ఎంపీడీవో. ప్రభుత్వ అధికారులు మరియు.రైతులు. మహిళా రైతులు పాల్గొన్నారు.

# గొల్లకురుమలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**పశుసంవర్ధక శాఖకు మంత్రిని కేటాయించాలి.**

**జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్.**

**రాష్ట్ర ప్రభుత్వం గొల్లకురుమలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని,పశుసంవర్ధక శాఖకు మంత్రిని కేటాయించాలి, గొర్రెలు,మేకల పెంపకందార్ల సంఘంట జి ఎం పి ఎస్. ఊ వరంగల్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ ప్రభుత్వం డిమాండ్ చేశారు.**

నర్సంపేట నవభారత్ మే 18 కృష్ణ

లిశనివారం రోజున వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణ కేంద్రంలోని ప్రజాసంఘాల కార్యాలయంలో గొర్రెలు, మేకలు పెంపకందార్ల సంఘంట జి ఎం పి ఎస్ఊ వరంగల్ జిల్లా అధ్యక్షులు చల్ల మల్లయ్య అధ్యక్షతన నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశంలో జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ మాట్లాడుతూ గొల్లకురుమలకు రెండో విడత గొర్రెల పంపిణీ భాగంగా అధికారంలోకి రాగానే రెండు లక్షల రూపాయల నగదు బదిలి చేస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు గొర్రెల పంపిణీ పై ఎలాంటి కార్యాచరణ చేయడం లేదని మండిపడ్డారు. గొర్రెల కాపరుల సహకార సంఘంలకు ఎన్నికలు నిర్వహించకుండా, కాలయాపన చేస్తుందని ఆయన అన్నారు, గొర్రెలకు, మేకలకు ఉచితంగా ఇన్సూరెన్స్ చేయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, గత బిఆర్ఎస్ ప్రభుత్వం యాదవ, కురుమలను మోసం చేసినట్లే, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే పద్ధతిలో వ్యవహరిస్తుందని మండిపడ్డారు, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కవస్తున్న ఏ ఒక్క హామీని అమలు చేయకుండా, పాత ప్రభుత్వం అడుగుజాడల్లో నడుస్తుందని విమర్శించారు, గొర్రెల కోసం కటిన డిడిలను సంవత్సరం కాలం పాటు ఉంచుకొని వాపస్ ఇచ్చారని ఆయన అన్నారు, తక్షణమే ప్రభుత్వం గొల్లకురుమలకు ఇచ్చిన హామీలు భాగంగా రెండు లక్షల రూపాయలు నగదు బదిలీ చేయాలని డిమాండ్ చేశారు, ప్రమాదవశాత్తు చనిపోయిన గొర్రెల కాపారులకు 10 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని, 50 సంవత్సరాలు నిండిన గొల్లకురుమలకు 5000 రూపాయల పింఛన్ కేటాయించాలని, ఖాళీగా ఉన్న వెటర్నరీ పోస్టులను




భర్తీ చేయాలని, ప్రతి గ్రామంలో వెటర్నరీ హాస్పటల్ నిర్మించాలని, మేత భూముల కోసం కేటాయించిన 559,1016 జీవోలు పకడ్బందీగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,

ఇచ్చిన హామీలను, సమస్యలను పరిష్కరించకుంటే పెద్ద ఎత్తున ఆందోళన, పోరాటాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో కుక్కల సతీష్,జక్క రవి,కుక్కల రాజు, నాంచారి కుమారస్వామి,%ు%. రమేష్,కావటి నరసింహారావు, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నవభారత్
ఆదివారం 18 మే 2025

### గోకవరం, కోరుకొండ,రాజానగరం

# ప్రాంతాల్లో పునరావాసం కల్పించండి

### -: తహసీల్దార్ సరస్వతికి నిర్వాసితుల వినతి

( చింతూరు,నవభారత్,మే 17 )



వి.ఆర్.పురం మండలంలోని వడ్డిగూడెం, రాజపేట,చిన్నమట్టపల్లి మూడు గ్రామ పంచాయతీల పరిధి లోగల గిరిజనేతర పోలవరం నిర్వసితులు, తమకు తూర్పు గోదావరి జిల్లా, గోకవరం, కోరుకొండ, రాజానగరం గ్రామాల పరిసర ప్రాంతాలలో పునరావాసం కల్పించాలని కోరుతు, శనివారం తహసీల్దార్ సరస్వతికి నిర్వాసితులు వినతి పత్రం అందించారు. వినతి పత్రాన్ని పరిశీలించిన తహసీల్దార్ విషయాన్ని ఉన్నత స్థాయి అధికారుల దృష్టికి తీసుకొని వెళ్ళి,తగు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం నిర్వాసితులు విలేఖరులతో మాట్లాడారు. నిర్వాసితులు కోరుకున్న చోట పునరావాసం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందన్నారు. పునరావాసం విషయంలో అధికారులు గ్రామాల్లో గ్రామ సభలు పెట్టి, మెజార్టీ నిర్వహిత కుటుంబాలు కోరుకున్నచోట పునరావసం కల్పించాలన్నారు. ఇటీవల అధికారులు చూపించిన తిరువూరు ప్రాంతం వైపు వెళ్లేందుకు మెజార్టీ నిర్వాసితులు సుముఖత చూపటం లేదన్నారు. నిర్వాసితులు తాము వెళ్తామని చెప్పిన ప్రాంతాలకు అధికారులే సొంత ఖర్చులతో తీసుకొని వెళ్ళి స్థలాలు చూపించాలన్నారు. అక్కడి రైతులతో అధికారులే మాట్లాడి పునరావాస కాలనీలకు అవసరమైన స్థలాన్ని కొనుగోలు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో చిన్నమట్టపల్లి సర్పంచ్,వైసిపి సీనియర్ నాయకులు పిట్టా.రామారావు, సంబంధిత గ్రామాల స్థానిక ప్రజా ప్రతినిధులు వడ్డాణపు.భాగ్యలక్ష్మి, వడ్డాణపు.శారద, ముత్యాల.భవాని, వైసిపి నాయకులు బొడ్డు.సత్యనారాయణ,ముత్యాల.గౌతం, కోటం.జయరాజు, వడ్డాణపు.రాజారావు, ముంజపు.రాము, కోట్ల.సత్యనారాయణ కాపారపు.నాగు తదితరులు ఉన్నారు.

## నూతన ఏసీపీ ని కలిసిన ఎన్ హెచ్ ఆర్ సి (ఎన్జీవో) కమిటీ సభ్యులు వరంగల్ జిల్లా చైర్మన్ ద్యాగల శ్రీనివాస్



నర్సంపేట నవభార త్ మే 18 కృష్ణ

వరంగల్ జిల్లా నర్సంపేటకు నూతనంగా వచ్చిన అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసీపీ) రవీందర్ రెడ్డి ని నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్జీవో) కమిటీ సభ్యులు ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ మరియు వరంగల్ జిల్లా చైర్మన్ ద్యాగల శ్రీనివాస్ శనివారం రోజున మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా చైర్మన్ ద్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా యువత విచ్చలవిడిగా దొరుకుతున్న గంజాయి మత్తుకు బానిసలు అవుతు ఎక్కడపడితే అక్కడ ఘర్షణలకు పాల్పడుతూ నియోజకవర్గ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అటువంటి వారిని గుర్తించి అరికట్టడంలో మీ పోలీసు అధికారులు కఠినంగా చర్యలు తీసుకోవాలని తెలియజేయడం జరిగిందన్నారు. అంతే కాకుండా గుట్కా, తంబాకు లాంటివి నియోజకవర్గం ఇష్టానుసారంగా విక్రయించడం జరుగుతుందని వాటిని అమ్ముతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.దీంతోపాటు ఇష్టానుసారంగా వ్యవహరించే భూ దందా దారులను, రౌడీ షీటర్ల పట్ల కూడా దృష్టి సారించాలని అన్నారు. దానికి ఏసీపీ రవీందర్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ చైర్మన్ భూక్య భద్రునాయక్, జిల్లా జనరల్ సెక్రటరీ చెన్నూరి రవి, జిల్లా సెక్రటరీలు మద్దెల శ్యామ్ కుమార్, గాదగోని బిక్షపతి, కొమ్ముక బాబు, జిల్లా యూత్ చైర్మన్ గోపగాని నాగరాజు, జిల్లా మహిళా సెక్రటరీ బండి విజయ, చెన్నారావుపేట మండల మహిళా చైర్మన్ ముంజలక్ష్మి, నర్సంపేట మండల సెక్రెటరీ మారపాక రమేష్, జిల్లా కౌన్సిల్ మెంబర్లు గుండు బాబ్జీ, కర్రి శివాజీ లతో పాటు సభ్యులు పాల్గొన్నారు.

# సిద్దిపేట జిల్లా లో టీజీఐఐసి ఈడి నిఖిల్ చతుర్వేది పర్యటన

### ఇండస్ట్రియల్ పార్క్ కోసం కేటాయించిన స్థలాలను పరిశీలించిన టీజీఐఐసి, జిల్లా అధికారులు

నవభారత్ సిద్దిపేట మే 17.



సిద్దిపేట జిల్లా ములుగు, వర్గల్ మండలాల్లో టీజిఐఐసి ఈడి నిఖిల్ చక్రవర్తి పర్యటించారు. వర్గల్, ములుగు మండలాల్లో నీ ములుగు, పీర్లపల్లి, కొత్తూరు, వర్గల్, తునికి బొల్లారం గ్రామాల్లో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు కోసం స్థల పరిశీలన చేశారు. సుమారు వెయ్యి ఎకరాల్లో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేస్తున్నట్లు టీజిఐఐసి ఈడి నిఖిల్ చక్రవర్తి తెలిపారు. ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు కోసం ఇప్పటి వరకు సేకరించిన భూమి వివరాలు, ఇంకా సేకరించాల్సిన భూమి ఎంత? సేకరించిన భూములకు సంబంధించి ఏమైనా వివాదాలు ఉన్నాయా అని ఈడి జిల్లా ఉన్నతాధికారులను క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈడి నిఖిల్ చక్రవర్తి తో పాటు సిద్దిపేట అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ అబ్దుల్ హమీద్, జీడిమెట్ల జోనల్ మేనేజర్ అనురాధా, టీజిఐఐసి డిజిఎం లు రామ్ దేవ్, నాగరాజు, స్థానిక రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన

### మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి

నవభారత్ మే 17 (పాలేరు)



పాలేరు నియోజకవర్గం ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి గ్రామానికి చెందిన తాళ్లపల్లి రామయ్య- ఎల్లమ్మ మరియు చింత గింజ సంగయ్య-ఎల్లమ్మ గార్ల ఆహ్వానం మేరకు శ్రీకాంత్ -మనీషా ల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ఖమ్మం రూరల్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్ , కొప్పుల ఉపేందర్ రెడ్డి , గోళ్ళపాడు మాజీ సర్పంచ్ కళ్లెం వెంకట రెడ్డి , బి ఆర్ ఎస్ పార్టీ మండల నాయకులు అక్కినేపల్లి వెంకన్న ,మద్దిన్ని శ్రీనివాస్ ,గుడ్డు శ్రీనివాస్ రావు, తాళ్లపల్లి ఉపేందర్ , తేజవత్ యల్లయ్య, నాగెల్లి నవీన్, మరికంటి వెంకటేశ్వర్లు, శ్రీను, కొండం వెంకటేశ్వర్లు, గడ్డికొప్పుల నాగరాజు, సోషల్ మీడియా ఉదయకుమార్. తదితరులు పాల్గొన్నారు

## అంతర్జాతీయ అందాల పోటీలను సందర్శించే అవకాశం లభించడంపై ఆనందం వ్యక్తపరచిన స్థానిక విద్యార్థి.

బెల్లంపల్లి నవభారత్ మే17 :



తెలంగాణ ప్రభుత్వ పర్యవేక్షణలో హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో మే 10 నుండి 31 వరకు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అంతర్జాతీయ అందాల పోటీలో,తెలంగాణ సోషల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాలలో అత్యధిక మార్కులతో ఉత్తీర్ణులైన విద్యార్థులకు క్రీడలను వీక్షించే అవకాశం లభించింది. ఈ సందర్భంగా, షేక్‌పేట్ సీఓఈ లో చదువుతున్న ప్రథమ్ పాండే మే 10న క్రీడలను వీక్షించాడు. తిరిగి అవకాశం లభించడంతో శనివారం క్రీడలను వీక్షించాడు. ఈ సందర్భంగా బెల్లంపల్లి నివాసి ప్రథమ్ పాండే అంతర్జాతీయ స్కేటింగ్ క్రీడాకారుడు తేజస్ పడిగను కలిసి తమ అనుభవాలను వ్యక్త పరిచాడు. అంతర్జాతీయ క్రీడలను సందర్శించే అవకాశం కల్పించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి, %ు+ూెౌ=జు×ూ% కార్యదర్శి అలుగు వర్షిణికి, ప్రిన్సిపాల్ బాలస్వామికి,కళాశాల ఉపాధ్యాయులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# టీచర్ల వృత్యంతర శిక్షణ శిబిరాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి

నవభారత్ సిద్దిపేట మే 17.



సిద్దిపేట ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రభుత్వం చేపట్టిన ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాలల టీచర్ల వృత్యంతర శిక్షణ శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించబడుతున్న గణితము మరియు ఆంగ్ల ఉపాధ్యాయుల శిక్షణా శిబిరాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.. టీచర్లు బలోపేతం అయితే పిల్లలు బలోపేతం అవుతారు. తద్వారా ప్రభుత్వ పాఠశాల వ్యవస్థ పటిష్టం అవుతుందని సూచిస్తూ శిక్షణలో భాగంగా కంటెంట్, ఐసిటి, మెథడాలజీకి సంబంధించిన ఇచ్చినటువంటి అంశాలను చక్కగా తెలుసుకొని వాటిని పాఠశాలల్లో అమలు చేయవలసిందిగా సూచించారు. అంతేకాకుండా ఆంగ్ల ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ పిల్లలు విస్తృతంగా చదివేల ప్రోత్సహించి వీలైనంత మటుకు గ్రామరు, స్పోకెన్ ఇంగ్లీష్ అంశాలపై దృష్టి పెట్టి పిల్లవాడు స్వీయ పాఠకుడు అయ్యేలా శిక్షణ ఇవ్వాలని ఉపాధ్యాయులను కోరారు. గణిత ఉపాధ్యాయులు లాజికల్ మాథెమాటిక్స్ పై దృష్టి పెట్టి గ్రామీణ ప్రాంతాలలో విద్యార్థులు మరింత నైపుణ్యవంతులుగా తయారు చేసేలా శిక్షణ పొందుతూ చక్కని ప్రణాళికతో బోధిస్తూ శిక్షణానంతరం వాళ్ళల్లో వచ్చిన మార్పుని ఎలాంటి ప్రాక్టీసెస్ చేస్తున్నారు అన్న అంశాన్ని ఇంపాక్ట్ స్టడీ లాగ నిర్వహించి రాబోయే కాలంలో మరింత నైపుణ్యవంతమైనటువంటి శిక్షణను తీసుకోవాల్సిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపారం ఎలా సాగుతోందమ్మా..?

### కొత్తగూడెం కలెక్టరేట్ లోని మహిళా శక్తి క్యాంటీన్ సందర్శనలో డిప్యూటీ సీఎం భట్టి, ఎంపీ రఘురాం రెడ్డి.

నవభారత్ పాల్వంచ మే 17.





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ "ఎలా ఉన్నారమ్మా.. వ్యాపారం బాగా జరుగుతోందా..?" అంటూ.. కొత్తగూడెం కలెక్టరేట్ లోని ఇందిరా మహిళా శక్తి కాంటీన్ నిర్వాకులను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి ఆత్మీయంగా పలకరించి వివరాలు తెలుసుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో శనివారం పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన, ప్రారంభోత్సవాలకు విచ్చేసిన సందర్భంగా.. కలెక్టరేట్ లోని హెలిప్యాడ్ కు చేరుకున్న డిప్యూటీ సీఎం, ఎంపీ రఘురాం రెడ్డి...కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ లతో కలిసి లిఫ్ట్ సమీపంలో గల కాంటీన్ ను సందర్శించి.. లాభసాటిగా నిర్వహిస్తున్నారా..? అంటూ అడిగారు. "బాగుంది సార్.. క్యాంటీన్ బాగానే నడుస్తోంది.."అంటూ నిర్వాకులైన మహిళలు బదులివ్వగా.. సంతోషం వ్యక్తం చేశారు. ఆ తర్వాత.. డిప్యూటీ సీఎం భట్టి, ఎంపీ రఘురాం రెడ్డి అక్కడ కాఫీ సేవించి.. అధికారులతో సమావేశానికి వెళ్లారు.

# హలో బహుజన చలో హైదరాబాద్ కలపత్ర రిలీజ్ జూన్ 7



నర్సంపేట నవభారత్ మే 18 కృష్ణ

వరంగల్ జిల్లా నర్సంపేట కేంద్రంలో తనుగుల రామచంద్రు ఆధ్వర్యంలో బహుజన్ రాజ్యాధికార పార్టీ ఆవిర్భావ సభ కలపత్రం రిలీజ్ చేశారు జూన్ 7.రోజున సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో హైదరాబాద్లో ఆవిర్భావ సభ జయప్రదం చేయాలని నర్సంపేట ఎమ్మార్వో ఆఫీస్ వద్ద కలపత్రం రిలీజ్ చేశారు ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జన్ను సాంబయ్య బిఆర్పి కన్వీనర్, బుర్రి సాగర్ జీరో సెవెన్, శ్రీకాంత్ కన్వీనర్ సాంబయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు గొప్ప శుభవార్త ఇన్నాళ్లు బానిసలుగా ఉన్న బహుజనులకు అండగా, బలంగా ఉన్న బానిస సంకెళ్ళను తెంచడానికి తెలంగాణ రాష్ట్రంలో నూతన రాజకీయ పార్టీగా బహుజన్ రాజ్యాధికార పార్టీని ఆవిర్భవిస్తున్నందుకు సంతోషిస్తున్నాం మనందరికి బలంగా ఆర్థికంగా సామాజికంగా విద్య వైద్య భూమి ఉద్యోగ రంగాల్లో వెనుకబాటు అణిచివేయడం జరిగింది. బహుజన రాజ్యాధికార పార్టీ రాజ్యాధికారమే లక్ష్యంగా యుద్ధానికి సిద్ధమయ్యే సాగుదాం ఎవరి వాటా వారికి దక్కేలా అలుపెరుగని పోరాటం చేస్తూ ముందుకు సాగుదామని తెలియజేస్తూ జూన్ 7న జరిగే ఆవిర్భావ సభను ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ అగ్రకులంలో పేదలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఉద్యమకారుడు కొర్ర గవర్ సింగ్ పీసరి రజిత బాణాల మరియ ఎండి శాయిదా రాష్ట్ర కో కన్వీనర్ కోట కవిత తనుగుల స్వప్న అంజి మాదాసి రాధా సంపూర్ణ వనమ్మ స్రవంతి భవ్య శ్రీ హన్నక్క మారెపల్లి శ్రీలత నరసయ్య మచ్చిక విజయ పాల్గొన్నారు

# శిశు మందిర్ లో సీబీఎస్ఈ అమలు భేష్

నూతన భవన నిర్మాణ పనులు పురోగతి అభినందనీయం

పూర్వ విద్యార్థులూ, దాతలారా.... శిశుమందిర్ కు సహకరించండి

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

కరీంనగర్ శ్రీ సరస్వతి శిశు మందిర్ ను సందర్శించిన కేంద్ర మంత్రి

నూతన భవన నిర్మాణ పనుల పురోగతిపట్ల సంతృప్తి వ్యక్తం చేసిన బండి సంజయ్





నవభారత్, కరీంనగర్, మే 17

కరీంనగర్ లోని సరస్వతి శిశు మందిర్ లో ఈ విద్యా సంవత్సరం నుండి సీబీఎస్ఈ విధానాన్ని అమలు చేయడంపట్ల కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. మానవీయ విలువలను పెంపొదిస్తూ దేశ భవిష్యత్ కోసం నవ తరాన్ని తయారు చేయడంలో సరస్వతి శిశు మందిర్ ఎంతో కీలక పాత్ర పోషిస్తున్నాయని కొనియాడారు. శిశు మందిర్ లో చదువుకోవడంవల్లే తాను ఈ స్థాయికి చేరుకుని ప్రజలకు సేవ చేయగలుగుతున్నానని చెప్పారు.

ఈరోజు ఉదయం కేంద్ర మంత్రి బండి సంజయ్ కరీంనగర్ లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా శిశు మందిర్ నూతన భవన నిర్మాణ పనులను పరిశీలించారు. తరగతి గదులను సందర్శించారు. భవన నిర్మాణ పనుల వివరాలను అడిగి తెలుసుకోవడంతోపాటు పనుల పురోగతిపట్ల సంతోషం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ ఈ స్కూల్ భవిష్యత్ తరాలకు, విద్యా ప్రగతికి నూతన దిశగా మార్గనిర్దేశం చేస్తుందన్న విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ విద్యా సంవత్సరం నుండి %జదీూజు% ప్రారంభించడం సంతోషదాయకమని పేర్కొన్నారు. "శిశుమందిరాలు సమాజ పరిరక్షణలో, మానవీయ విలువల పెంపొందింపులో, దేశ భవిష్యత్ కోసం విలువైన కొత్త తరాన్ని తయారు చేయడంలో ఎంతో కీలక పాత్ర పోషిస్తున్నాయి. నేను ఈ స్థాయిలో ఈ దేశానికి సేవ చేసే స్థాయికి చేరుకోవడానికి శిశుమందిర్ విద్యే పునాదిగా నిలిచింది. శిశుమందిర్ లో చదువుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నాను," అని తెలిపారు.

శ్రీ సరస్వతి శిశు మందిర్ నూతన భవన నిర్మాణానికి తన వంతుగా ఆర్థిక సహాయ సహకారాలు తప్పకుండా అందిస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థుల ఉత్తమ భవిష్యత్తు కోసం తాను ఎల్లప్పుడూ తోడుగా ఉంటానని భరోసా ఇచ్చారు. అట్లాగే శిశు మందిర్ పూర్వ విద్యార్థులంతా శిశు మందిర్ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, తగిన ఆర్థిక సహాయ సహకారాలు అందించాలని కోరారు. వీరితోపాటు తరగతి గదిలోనే దేశ భవిష్యత్తు రూపుదిద్దుకుంటుందనే విశ్వసించే జాతీయవాదులు, దాతలందరూ సరస్వతి శిశు మందిర్ కు ఆర్థికంగా సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మాధవరం కాంతారావు, అజితేష్ (బిల్డర్), ఇంజినీర్ రాఘవ కృష్ణ, సమితి అధ్యక్షులు డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, కార్యదర్శి ఎలగందుల సత్యనారాయణ, పాఠశాల కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి, విభాగ్ కార్యదర్శి మేచినేని దేవేందర్ రావు, పాక సత్యనారాయణ, గోనె భూమయ్య, దావులూరి మురళీధర్, గట్టు శ్రీనివాస్, గుగ్గిలపు రమేష్, డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్, రాపర్తి శ్రీనివాస్, డాక్టర్ నాళ్ల సత్య విద్యాసాగర్, సీఏ నిరంజనాచారి, పులాల శ్యామ్, మూల ప్రభాకర్ రెడ్డి ఆచార్యుల బృందం ఈ కార్యక్రమానికి హాజరై విలువైన సూచనలు చేశారని పాఠశాల ప్రిన్సిపాల్ సముద్రాల రాజమౌళి తెలిపారు.

# సరిహద్దుల్లో జవాన్.. ఇక్కడ భూమి కబ్జా..

నవభారత్,సిద్దిపేట, మే 17

జిల్లాలోని దుబ్బాక మండలంలో ఆర్మీ జవాన్ భూమి కబ్జా తీవ్ర కలకలం రేపుతోంది. తన భూమిని కబ్జా నుంచి కాపాడాలంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జవాన్ సోషల్ మీడియాలో వీడియో ద్వారా విజ్ఞప్తి చేశారు. దేశ సరిహద్దుల్లో తాను పోరాడుతుంటే తమ భూమిని కబ్జా చేశారంటూ అక్బర్‌పేట మండలం చౌదర్‌పల్లికి చెందిన రామస్వామి అనే ఆర్మీ జవాన్ సెల్ఫీ వీడియోను విడుదల చేశారు. తమ భూమిని కబ్జాదారుల చెర నుంచి విడిపించి తమకు ఇప్పించాలంటూ సీఎం రేవంత్ రెడ్డికి సదరు జవాన్ వీడియోలో విన్నవించారు. ప్రస్తుతం ఈ వీడియో రాష్ట్రవ్యాప్తంగా హాట్‌టాపిక్‌గా మారింది.

దేశం సరిహద్దుల్లో తాను పోరాడుతుంటే తన సొంత గ్రామంలో తన భూమిని కొంత మంది కబ్జా చేశారని జవాన్ రామస్వామి ఆవేదన వ్యక్తం చేశారు. భూమి విషయంలో నిలదీస్తున్న తన తల్లిదండ్రులు, కుటుంబాన్నీ కబ్జాదారులు బెదిరిస్తున్నారని తెలిపారు. తమ భూమిని కబ్జా చేసిన వ్యక్తి సోదరుడు వీఆర్వో కావడంతో అధికారులంతా వారికే మద్దతు తెలుపుతున్నారని జవాన్ ఆరోపించారు. స్థానిక ఎమ్మార్వో సైతం కబ్జాదారుడి తరఫునే మాట్లాడుతూ ఇబ్బందులకు గురిచేస్తున్నాడని ఆవేదన చెందారు. తన భూమిని తనకు ఇప్పించాలంటూ ఆర్డీవో, జిల్లా అధికారులు, కలెక్టర్‌ను కలిసినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని వాపోయారు. ఎలాగైన తమ భూమిని తిరిగి ఇప్పించాలని వీడియో ద్వారా సీఎం రేవంత్ రెడ్డికి జవాన్ విజ్ఞప్తి చేశారు.





తన సోదరుడికి చెందిన ఎకరం పొలాన్ని చుక్కా రమేష్ అనే వ్యక్తి తన అన్నదమ్ముల పేరు మీద మార్పు చేయించుకున్నాడని జవాన్ రామస్వామి సోదరుడు ఆరోపించారు. దీనిపై తమకు న్యాయం చేయాలని సీఎం రేవంత్‌ను వీరు కోరుతున్నారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి తమ భూమిపై తమకే హక్కులు కల్పించాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు. ఇదే విషయంపై జిల్లా మాజీ మంత్రి హరీష్ రావు స్పందించి.. వెంటనే కలెక్టర్‌తో మాట్లాడారు. ఆర్మీ జవాన్‌కు సంబంధించిన భూమిపై విచారణ జరిపి అతడికి ఇప్పించాలని మాజీ మంత్రి చెప్పినట్లు తెలుస్తోంది.

# హైదరాబాద్ అభివృద్ధి కోసం రాజకీయాలకు అతీతంగా పనిచేస్తాం

## కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

నవభారత్, హైదరాబాద్, మే 17

ఎన్నికలప్పుడు మాత్రమే రాజకీయాలు ఉంటాయని.. అభివృద్ధి పనుల్లో మాత్రం పార్టీలకు అతీతంగా ప్రజల కోసం పని చేస్తామని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. ఇవాళ(శనివారం) బోరబండలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. చాలా సంవత్సరాలుగా ఈ రిజర్వాయర్‌ను పూర్తి చేయాలని రెహమత్‌నగర్ ప్రజలు ఆందోళన చేశారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు.

ఎన్నో ఆందోళనల తర్వాత ఈ రిజర్వాయర్ పూర్తి అవ్వడం సంతోషకరమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చెప్పారు. దేశంలో అభివృద్ధి చెందుతున్న నగరాల్లో హైదరాబాద్‌కు స్థానం ఉందని తెలిపారు. హైదరాబాద్ జనాభా 33 శాతానికి చేరిందని అన్నారు. నగరానికి ఎంతోమంది జీవనోపాధి కోసం వస్తుంటారని చెప్పారు. హైదరాబాద్‌లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. గత పదేళ్లుగా హైదరాబాద్‌కు ఒక్క చుక్క అదనపు నీరు గోదావరి, కృష్ణా జలశయాల నుంచి రాలేదని అన్నారు. భాగ్యనగరం ఎంతో అభివృద్ధి చెందుతుందని.. నీటిశాతంలో సిటీకి ఎక్కువ కేటాయించాలని కోరారు. హైదరాబాద్ మెట్రోకు సంబంధించిన ప్లానింగ్‌ను కేంద్ర ప్రభుత్వానికి పంపాలని సూచించారు. హైదరాబాద్ అభివృద్ధి కోసం అన్నిరకాలుగా కృషిచేస్తామని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

తాగునీటి సమస్యకు పరిష్కారం: మంత్రి పొన్నం ప్రభాకర్

యూసుఫ్‌గూడాలో రూ.75 లక్షలతో అండర్ గ్రౌండ్ నాళ ఆధునికీకరణకు మంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, మేయర్ గద్వాల విజయలక్ష్మి, జూబ్లీహిల్స్ కాంగ్రెస్ ఇన్‌చార్జి అజారుద్దీన్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, సీఎన్ రెడ్డి, బాబా ఫసియుద్దీన్, వాటర్ బోర్డ్ ఎంపీ అశోక్‌రెడ్డి, ఇతర ముఖ్య నేతలు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. పెరుగుతున్న జనాభా దృష్ట్యా నగరంలో తాగునీటి సమస్యను పరిష్కరించడానికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని సహాయం చేయాలని




రాష్ట్ర ప్రభుత్వం తరుపున గతంలో కోరామని మంత్రి పొన్నం ప్రభాకర్ గుర్తుచేశారు.

హైదరాబాద్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కృషి చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని రహమత్‌నగర్, బోరబండ డివిజన్‌లలో తాగునీటి సమస్యను పరిష్కరించామని తెలిపారు. రూ.5.75 కోట్లతో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, మేయర్ గద్వాల విజయలక్ష్మితో కలిసి రిజర్వాయర్‌ను ప్రారంభించామని అన్నారు. హైదరాబాద్ అభివృద్ధిపై రాజకీయాలకు అతీతంగా ఈ కార్యక్రమాలు చేపడుతున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పుకొచ్చారు. గత పదేళ్లలో నగరంలో 13.80 లక్షల కనెక్షన్లు పెరిగాయని తెలిపారు. గతంలో కృష్ణా, గోదావరి నుంచి వచ్చే నీటిని నగరంలో వినియోగించలేదని చెప్పారు. దాదాపు రూ. 7 వేల కోట్లతో 20 టీఎంసీల నీటిని వినియోగించుకునేలా ప్లాన్ చేస్తున్నామన్నారు. ఇందుకోసం టెండర్ల ప్రక్రియ చేపట్టామని తెలిపారు. రహమత్‌నగర్, బోరబండ ప్రజలు చాలా కాలంగా తాగునీటి సమస్యను ఎదుర్కొంటున్నారని చెప్పారు. తాగునీటి సమస్యకు చెక్ పెట్టేలా రిజర్వాయర్ నిర్మాణం చేపట్టామని అన్నారు. హైదరాబాద్‌లో నెలకొన్న పలు సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని మంత్రి పొన్న ప్రభాకర్ పేర్కొన్నారు.

# సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

నవభారత్, కరీంనగర్, మే 17

వివిధ కారణాలతో అనారోగ్యానికి గురై ఆర్థికంగా ఇబ్బందులు పడ్డవారిని ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆదుకుంటున్నామని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.నగర కాంగ్రెస్ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు నరేందర్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొంది ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ఆపద్బంధుగా ఉపయోగపడుతుందని అన్నారు.నగర కాంగ్రెస్ కార్యాలయంలో గతంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధితో పాటు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను పరిష్కరిస్తున్నామని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.సిఎంఆర్ఎఫ్ చెక్కులు పొందిన వారిలో మాచర్ల పద్మ,బాకారపు మాలతీ, చందా రేణుక,జయసుధ, జుబేదా బేగం,శామీన్ బేగం, తప్పట్ల నరేష్, వూకంటి ఆనంద్ రెడ్డి,గొడుగు మల్లయ్య తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో గుండాటి శ్రీనివాస్ రెడ్డి, ఖలీల్,షెహన్షా,లక్కీరెడ్డి కిరణ్ రెడ్డి,



అనిల్, జూపాక సుదర్శన్,రాజకుమార్, మీరజ్,మాసూమ్ ఖాన్,నదీమ్ తదితరులు పాల్గొన్నారు.

# వాణిజ్య పనుల శాఖ జాయింట్ కమిషనర్ లకు సన్మానం

నవభారత్, కరీంనగర్, మే 17

కరీంనగర్ పట్టణంలో శనివారం రోజు ఒక హెూటల్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన ఒక రోజు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఎస్టీ పై ఒక అవగాహన సదస్సు జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వరంగల్ వాణిజ్య పనుల శాఖ జాయింట్ కమిషనర్ శశిధరచారి నిజామాబాద్ వాణిజ్య పనుల శాఖ జాయింట్ కమిషనర్ జి రమేష్ ఈ కార్యక్రమానికి స్వభాధ్యక్షులుగా కరీంనగర్ వాణిజ్య పనుల శాఖ జాయింట్ కమిషనర్ కే రవి కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కరీంనగర్ ఉమ్మడి జిల్లాల సిరిసిల్ల జగిత్యాల్ పెద్ద పల్లి కరీంనగర్ వాణిజ్య పనుల శాఖకు సంబంధించిన అసిస్టెంట్ కమిషనర్ స్థాయి నుండి జూనియర్ అసిస్టెంట్ వరకు ఈ ఒక్క జిఎస్టి అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొన్న ఏ రవికుమార్ మాట్లాడుతూ ఎవరైనా వ్యాపారుస్తుడు గూడ్స్ అండ్ సర్వీస్ టాక్స్ లైసెన్స్ పొందడానికి దరఖాస్తు పెట్టినట్లయితే వాణిజ్య పనుల శాఖకు సంబంధించిన ఏ సి టి ఓ అధికారి అతను దాఖలు చేసిన లైసెన్స్ ఫైల్ను అన్ని రకాలుగా డాక్యుమెంట్స్ సబ్మిట్ చేశాడా లేదా అని తనకి చేసుకొని అతను ఎక్కడ షాపు పెట్టుతున్నాడో అక్కడికి వెళ్లి ఆ యొక్క షాపు పెడుతున్న సొంతమ కాక కిరాయి కు తీసుకున్నట్టయితే ఆ ఇంటి యజమాని కిరాయి ఇస్తున్న అగ్రిమెంటే విద్యుత్ బిల్లు మరియు షాపు పెట్టదల్చుకున్న ఇంటి యజమాని షాపు హౌస్ నెంబర్ మున్సిపల్ కు సంబంధించిన టాక్స్ చెల్లించిన రిసిప్ట్ బ్యాంక్ అకౌంట్ పాన్ కార్డు అతని ఫోటో అన్ని రకాల పేపర్లను తనకి చేసిన తర్వాతనే అతనికి గూడ్స్ అండ్ సర్వీస్ టాక్స్ లైసెన్స్ ఇవ్వాలి మరియు అతను ఎక్కడైనా గతంలో వ్యాపారం చేశాడా లేదా అని అతని ఆధార కార్డు ద్వారా అతని వివరాలు తెలుసుకోవాలి అతను లైసెన్స్ పొందిన తర్వాత ప్రతినెల రిటన్ సబ్మిట్ చేయాలి

ఒక నెలలో ఎంత వ్యాపారం చేశాడో దానికి తగిన టాక్స్ చెల్లించాలి అని మరికొన్ని వివరాలతో అయినా వ్యాపారస్తుని వద్ద నుండి తెలుసుకోవాలని ఆయన తెలియజేశారు నిజామాబాద్ వాణిజ్య పనుల శాఖ జాయింట్ కమిషనర్ జి రమేష్ మాట్లాడుతూ ఒక్కొక్క వ్యాపారి ఎంత వ్యాపారం చేస్తున్నాడు దానికి తగిన అన్ని రకాల టాక్స్ లు చెల్లిస్తున్నాడా లేదా అని ప్రతిసారి అధికారుల దృష్టి వ్యాపారులు చేస్తున్న వ్యాపారస్తులకు సంబంధించిన వ్యాపారం కొరకు లైసెన్స్ పొంది అదే వ్యాపారం చేస్తున్నాడా లేక ఇంకో వ్యాపారం చేస్తున్నాడా అని తనకి కూడా అధికారులు తీయాలి ఎవరైనా వ్యాపారం చేసేటప్పుడు టాక్స్ ఎక్కువగట్టి తక్కువ వ్యాపారం చేసినట్టు రిటన్స్ దాఖలు చేస్తే దానిని అన్ని రకాలుగా తనకిల్లు చేయాలి చాలామంది వ్యాపారుస్తులు మాకు ప్రభుత్వం ద్వారానే రావలసిన బకాయిల గురించి వారు ఏదైనా దరఖాస్తు సమర్పించినచో ఆ యొక్క దరఖాస్తు అన్ని రకాలుగా తనకిల్లు చేసి తర్వాత అతనికి ఇవ్వవలసింది వాస్తవమా కాదా అని తెలుసుకోవాల్సిన బాధ్యత వాణిజ్య పనులు అధికారిది వరంగల్ వాణిజ్య పనుల శాఖ జాయింట్ కమిషనర్ శశిధరచారి మాట్లాడుతూ ఆడిట్ చేసేటప్పుడు ఎలా చేయాలి వ్యాపారస్తుడు ఎంత వ్యాపారం చేశాడు మనకు ప్రతినెల దాఖలు చేసిన రిటన్స్ మరియు సంవత్సరానికి అతను ఎన్ని లక్షల టర్నవర్ చేశాడు దానికి బట్టి మనము వ్యాపారస్తుని వ్యాపారానికి సంబంధించిన రిటర్న్ దాఖలు చేసిన దానిని అన్ని కోణాలలో తనకి చేసి అప్పుడు అసెస్మెంట్ ఆర్డర్ పాస్ చేయాలి ఆడిట్ చేసేటప్పుడు కూడా అన్ని రకాలుగా తనకీలు చేయవలసిన బాధ్యత వాణిజ్య పనుల శాఖ అధికారుల మీద ఉంటుంది అని తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వాణిజ్య పనుల శాఖ నిజామాబాద్ జాయింట్ కమిషనర్ జి రమేష్ కరీంనగర్ వాణిజ్య పనుల శాఖ జాయింట్ కమిషనర్ ఏ రవికుమార్ లకు తెలంగాణ వాణిజ్య పనుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ కరీంనగర్ ఉమ్మడి జిల్లాల వాణిజ్య పనుల శాఖ డివిజన్ అధ్యక్షులు జి బిక్షపతి జనరల్ సెక్రెటరీ మహమ్మద్ సలావుద్దీన్ ఉపాధ్యక్షులు ఏ అనిల్ కుమార్ మొహమ్మద్ అబ్దుల్ బారి శంకర్ శ్రీనివాస్ కృష్ణవేణి రజిత సునీత విష్ణు వెంకటరమణ ప్రవీణ్ రెడ్డి ముప్పిడి శ్రీనివాస్ నరేష్ వాణిజ్య పనుల శాఖ అసిస్టెంట్ కమిషనర్లు చరణ్ మాధయ్య కవిత శైలజ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

ఈ కార్యక్రమంలో పాల్గొన్న నిజామాబాద్ వాణిజ్య పనుల శాఖ జాయింట్ కమిషనర్ జి రమేష్ కరీంనగర్ వాణిజ్య పనుల శాఖ జాయింట్ కమిషనర్ కే రవికుమార్ వరంగల్ వాణిజ్య పనుల జాయింట్ కమిషనర్ శశిధర చారి లకు తెలంగాణ వాణిజ్య పనుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఉద్యోగ సంఘ నాయకులు జి బిక్షపతి ఏ అనిల్ కుమార్ మొహమ్మద్ అబ్దుల్ బారి మహమ్మద్ సలావుద్దీన్ ముప్పిడి శ్రీనివాస్ విష్ణు వెంకటరమణ ప్రవీణ్ రెడ్డి సునీత కృష్ణవేణి రజిత శంకర్ వీరి సమక్షంలో ఈ కార్యక్రమంలో పాల్గొన్న వాణిజ్య పనుల శాఖ అధికారులకు శాలువాలతో పుష్పగుచ్చాలతో షెల్డులు అందించి సన్మానం చేసినారు


విలేకరులు కావలెను.

నవభారత్ జాతీయ తెలుగు దినపత్రిక గత 15 సం॥ లుగా పాఠకుల ఆదరాభిమానాలు పొందుతూ అంచెలంచెలుగా ఎదిగి దినదినాభివృద్ధి చెందుతూ 16 సం॥లో అడుగు పెట్టి, ప్రతిరోజూ కొన్ని లక్షల మంది వీక్షిస్తున్న నవభారత్ జాతీయ తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాల్లో అన్ని జిల్లా, నియోజకవర్గ, మండల కేంద్రాల్లో రిపోర్టర్‌గా పని చేయుటకు అనుభవజ్ఞులైన విలేకరులు కావలెను.

నవభారత్ జాతీయ తెలుగు దినపత్రిక

జి. వెంకటేశ్వర్లు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఇంచార్జ్

సెల్: 9849128915

# 1-1-508/1/A, Gandhi Nagar, Musheerabad Hyd-20



Printer, Publisher and Owned by THOOM NIKHIL Published from: H. No:1-1-650/7/A, Gandhinager, Musheerabad, Hyderabad-500029
Printed at SRI VARUN PRINTERS & PUBLICATIONS, H.No. 1-1-562/1, Gandhi Nagar ,Hyderabad-20,T.S,RNI NO: APTEL/2009/28704 Call: 9393725726,navabharathdaily@gmail.com

నవభారత్
జాతీయ తెలుగు దినపత్రిక
ఆదివారం 18 మే 2025

# జిల్లా సమగ్ర అభివృద్ధికి అన్ని రకాల రవాణా వ్యవస్థలు అవసరం

**నల్ల బంగారంతో రాష్ట్రానికే వెలుగులు జిమ్మిన జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**
**గిరిజన జిల్లాను అభివృద్ధిలో నవ కాంతులతో ముందుకు తీసుకువెళ్తాం**
**గోదావరి నదిపై నావిగేషన్ అధ్యయనం చేపట్టాలి**
**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**







**నవభారత్, భద్రాద్రి కొత్తగూడెం మే 17**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమగ్ర అభివృద్ధికి రోడ్డు, రైల్వే, ఎయిర్ మరియు జల రవాణా వ్యవస్థలు అవసరమని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో పలు విద్యుత్ ఉప కేంద్రాలు మరియు కార్యాలయాల శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. అనంతరం ఐడిఓసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ గిరిజన ప్రాంతం, దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాద్రి రామాలయం అభివృద్ధికి రామాలయం చుట్టూ జాతీయ రహదారులను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కొత్తగూడెం నుండి కౌతాలంపూర్, కొత్తగూడెం నుండి హైదరాబాద్ వయా ఇల్లందు రహదారుల నిర్మాణం జరుగుతుందని అలాగే పోలవరం, సమ్మక్క సారక్క, అన్నారం, సుందెల్ల మరియు కాళేశ్వరం రిజర్వాయర్లు పూర్తి అయినవి కాబట్టి నావిగేషన్ అధ్యాయనం చేపట్టి జల రవాణా కు ప్రణాళికలు చేపట్టాలని ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మల్లు ని కోరారు. జిల్లాలో ఎయిర్పోర్ట్ కోసం గతంలో సూచించిన స్థలం ఎయిర్పోర్ట్ ఆఫ్ ఇండియా కొన్ని కారణాల వలన అనుమతులు లభించలేదని, ఎయిర్పోర్ట్ నిర్మాణం కొరకు త్వరలోనే మళ్లీ అధ్యయనం చేపడతామని తెలిపారు. గిరిజన జిల్లా అయినటువంటి జిల్లాలో నల్ల బంగారంతో రాష్ట్రానికే వెలుగులు జిమ్మిన జిల్లా లో అభివృద్ధి ఆగకుండా మారిన సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా ప్రజలకి ఏది అవసరమో వాటిని అందించడంలో ప్రభుత్వం ముందు ఉంటుందని మంత్రి తెలిపారు. సీతారామ ప్రాజెక్ట్ సంబంధించి అన్ని నియోజకవర్గాల్లో శాసనసభ్యులు తమ పరిధిలో కెనాల్ నిర్మాణానికి భూమి సేకరణకు చర్యలు చేపట్టాలన్నారు. ఆర్థికపరమైన కష్టాలు ఉన్నప్పటికీ భవిష్యత్తులో ఆదాయాన్ని పెంచుకొని ఈ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా ఉండే విధంగా అభివృద్ధి చేస్తూ ఈ గిరిజన జిల్లాను నవ కాంతులతో మెరిసే విధంగా అభివృద్ధిలో ముందుకు తీసుకువెళ్లడమే మా ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని రైతులు, రైతు కూలీలు, కార్మికులు మరియు ఉద్యోగులు వారి అభివృద్ధికి మా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. భవిష్యత్తులో విద్యుత్ కు ఎటువంటి లోటు లేకుండా నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యంగా ప్రతి నియోజకవర్గానికి మూడు నుంచి 6 విద్యుత్ ఉప కేంద్రాలు నిర్మించడమే లక్ష్యంగా శనివారం జిల్లాలో ఈ శంకుస్థాపనలు చేపట్టమని మంత్రి తెలిపారు. పామాయిల్ తోటలకు లోవెల్టేజీ సమస్యలు రాకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. అడవి స్థానంలో ఆయిల్ ఫామ్ సాగు చేపడుతున్నారని జిల్లా కలెక్టర్ ప్రోత్సాహంతో గిరిజనులు పోడు భూమిలో ఎక్కడైతే నీటి సౌకర్యం లేదో అక్కడ వెదురు పెంపకం ద్వారా ఆదాయం గడించి గిరిజనులు ఆర్థిక అభివృద్ధి చెందుతున్నారని అదేవిధంగా ఆయిల్ ఫామ్ సాగులో అంతర్పంటగా మునగ సాగు చేపడుతూ కలెక్టర్ సారధ్యంలో రైతులు అభివృద్ధి చెందుతున్నారన్నారు. ఒక మాట చెప్పగానే దానిపై అధ్యయనం చేసి, పరిశీలించి దానికి కావలసిన అన్ని ప్రణాళికలు సిద్ధం చేసి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కేంద్ర ప్రభుత్వానికి పంపించి అనుమతులు తీసుకుంటున్న డైనమిక్ కలెక్టర్ ఉండటం ఈ గిరిజన ప్రాంతం అదృష్టం అని మంత్రి కొనియాడారు. ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ కొరకు జిల్లా కలెక్టర్ ప్రతిపాదించిన వెంటనే ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారని ప్రపంచవ్యాప్తంగా మన జిల్లా విద్యార్థులు రాణిస్తారని మంత్రి ఆకాంక్షించారు. త్వరలోనే ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ పనులు ప్రారంభిస్తామని తెలిపారు.

దేశంలోనే ఏకైక ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీకి కొత్తగూడెం కేరాఫ్‌గా నిలిచిందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. కొత్తగూడెంలో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ కోసం ప్రభుత్వ పక్షాన గట్టి ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. ఏజెన్సీ ప్రాంతమైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పారిశ్రామికంగా తెలంగాణకే మణిహారమని చెప్పారు. భద్రాద్రి రామయ్య దర్శనానికి వచ్చే భక్తులకు సౌకర్యంగా ఉండేలా రైల్వేలైన్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. తెలంగాణ ఆయిల్ పామ్ హబ్‌గా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మారిందని అన్నారు. టెంపుల్ టూరిజం, ఏకో టూరిజం, ఇండస్ట్రీ టూరిజానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అపార అవకాశాలు ఉన్నాయని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలం

**నవభారత్, భద్రాద్రి కొత్తగూడెం, మే 17**

గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేయడమే తన రాజకీయ లక్ష్యమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఉద్ఘాటించారు. సీతారామ ప్రాజెక్ట్ పనులు పూర్తి చేసి పది నియోజకవర్గాల్లో సాగునీరు అందిస్తామని చెప్పారు. సాగర్ నీళ్లు అందించని పక్షంలో రాజీవ్ లింక్ కెనాల్ ద్వారా గోదావరి నీళ్లు అందజేస్తామని అన్నారు. ఇవాళ(శనివారం) కొత్తగూడెం, పాల్వంచలో డిప్యూటీ సీఎం [illegible] నాగేశ్వరరావు పర్యటించారు. కొత్తగూడెం కలెక్టరేట్ వద్ద మూడు విద్యుత్ సబ్ స్టేషన్లకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఎంపీ రఘురాం రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మీడియాతో మాట్లాడారు. రైతులకు నష్టాలు లేని దీర్ఘకాలిక లాభాలు తెచ్చే ఆయిల్ పామ్ పంట (%ూఅశ్రీ జూఖశ్రీఎ ఎతీశీజూ%) సాగుబాట పట్టాలని సూచించారు. జాతీయ రహదారులతో ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రగతిబాట పట్టనుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పుకొచ్చారు.



# కొత్తగూడెంలో విమానాశ్రయ ఏర్పాటుకు కృషి చేస్తా..:

**ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి**

**నవభారత్, భద్రాద్రి కొత్తగూడెం మే 17**

హైదరాబాద్ తర్వాత.. రెండో అతిపెద్ద పారిశ్రామిక కేంద్రమైన కొత్తగూడెంలో విమానాశ్రయ ఏర్పాటు కోసం కేంద్రస్థాయిలో కృషి చేస్తున్నట్లు ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాంరెడ్డి అన్నారు. గతంలో కేంద్ర విమానాయన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుని పలుమార్లు కలిశామని, ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా.. నుంచి కేంద్ర ప్రత్యేక బృందం కూడా వచ్చి సర్వే చేసిందని గుర్తు చేశారు. ఇక్కడి కలెక్టర్.. కేంద్రానికి ఓ రిపోర్ట్ కూడా ఇవ్వబోతున్నారని అన్నారు. అలాగే.. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు సంబంధించిన ముగ్గురు మంత్రులు ఉన్నారని, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల అభివృద్ధికి వారు రాష్ట్రంలో మిగతా జిల్లాలన్నింటీ కంటే ఎక్కువ నిధులు ఇక్కడికి తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నారని వివరించారు.



# లాయర్ కూతురు జడ్జి అయిన సందర్భంగా సన్మానం.

**నవభారత్, పాల్వంచ మే 17.**


భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో శనివారం పాల్వంచ బస్టాండ్ ఏరియాలో సన్మాన కార్యక్రమం చేపట్టారు.లాయరు కాటూరి సంజీవరావు కూతురు కాటూరి బిందు జడ్జిగా ప్రమోట్ అయిన సందర్భంగా షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్ శాలువా కప్పి పూల మాలలతో ఘనంగా సన్మాన%శీ% నిర్వహించారు.ఈ సందర్భంగా బొమ్మెర శ్రీనివాస్ మాట్లాడుతూ ఇటువంటి విజయాలు మరెన్నో అధిరోహించాలని ప్రశంసించారు. మారుమూల ప్రాంతంలో పుట్టి పెరిగి పట్టుదలతో ఉన్నత చదువులు చదివి ఎంతోమందికి ఆదర్శవంతంగా నిలిచినందుకు మీకు మీ కన్న తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చదలవాడ సూరి,గోడ్ల మోహన్ రావు, సలిగంటి కొమరయ్య,శివ, తదితరులు పాల్గొన్నారు.



# పాల్వంచలో 800 మెగావాట్ల విద్యుత్ కేంద్రాన్ని మంజూరు చేయించండి

**రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**
**ఆర్థిక, విద్యుత్ శాఖా మంత్రి భట్టి కి కాంగ్రెస్ వినతి**





**నవభారత్, పాల్వంచ మే 17**

విద్యుత్ కేంద్రం నెలకొల్పడానికి అన్నీ వనరులు ఉన్న పాల్వంచ పట్టణంలో 800 మెగావాట్ల విద్యుత్ కేంద్రాన్ని మంజూరు చేయించాలని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖాల మంత్రి మల్లు భట్టి విక్రమార్క ను కోరారు. శనివారం పలుస్ర అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడానికి పాల్వంచ పర్యటనకు వచ్చిన మల్లు భట్టి విక్రమార్క ను పాల్వంచ కాంగ్రెస్ నాయకులు కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ గత 60 సం"రాలుగా కేటీపిఎస్ ధర్మల్ పవర్ స్టేషన్ప ఏ బిసి యూనిట్లుగా కొనసాగేయని, కేంద్ర పర్యావరణ శాఖ ఏ యూనిట్ ను కూల్చివేశారన్నారు. అట్టి యూనిట్ ను వేరే ప్రాంతానికి మంజూరు చేయటం జరిగిందన్నారు. పాల్వంచలో తిరిగి యూనిట్ ను నెలకొల్పటానికి నీరు, బొగ్గు, స్థలం వంటి వనరులు పుష్కలంగా ఉన్నాయన్నారు. తక్కువ రవాణా సౌకర్యం ఖర్చుతో విద్యుత్ ఉత్పత్తి జరుగుతుందన్నారు. వేరే ప్రాంతానికి కర్మాగారం పంపటం వలన వేలాది మందికి ఉపాధి అవకాశాలు కోల్పోయారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తదుపరి అయినా విద్యుత్ కేంద్రం పాల్వంచలో నెలకొల్పుతారనే ఆశతో యువత వుందని, పాల్వంచలో 800 మెగా వాట్ల విద్యుత్ కేంద్రాన్ని నెలకొలిపి, ప్రాంత ప్రజలను ఆదుకోవాలని కొత్వాల అన్నారు. మంత్రులు భట్టి, తుమ్మల, ఎంపీ రామసహాయంలకు స్వాగతం పలికిన నేతలు

పాల్వంచ పర్యటనకు వచ్చిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కు, వ్యవసాయశాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురామిరెడ్డి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, వైరా శాసనసభ్యులు మాళోత్ రాందాస్ నాయక్, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటేల్, ఎస్పీ రోహిత్ రాజ లకు కొత్వాల బాబు నాయకత్వంలో కాంగ్రెస్ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న,యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు కాల్వ భాస్కర్ రావు, కనగాల నారాయణ, సాదంరామకృష్ణ, వై. వెంకటేశ్వర్లు, కాపర్తి వెంకటా చారి, కందుకూరి రాము, ఉండేటి శాంతి వర్ధన్, కాపా శ్రీను, పులి సత్యనారాయణ, మాలోత్ కోటి నాయక్, ఉండేటి ధనయ్య, టి. రమేష్, చింతా నాగరాజు, వాసుమల్ల సుందర్ రావు, గంగిరెడ్డి భువన్ సుందర్ రెడ్డి, ఎస్ కే చాంద్ పాషా, డిష్ నాగేశ్వరరావు, ఎస్ కే భాషా తదితరులు పాల్గొన్నారు.

# వర్షాల వల్ల బొగ్గు ఉత్పత్తి కుంటు పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి

**రోజుకు 2.2 లక్షల టన్నులబొగ్గు ఉత్పత్తి, 2.4 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరపాలి**
**సమీక్ష సమావేశంలో ఛైర్మన్, ఎండీ ఎన్. బలరామ్**



**నవభారత్, భద్రాద్రి కొత్తగూడెం మే 17**

వర్షాకాలం సమీపిస్తూన్న నేపథ్యంలో సింగరేణి సంస్థలో బొగ్గు ఉత్పత్తి, బొగ్గు రవాణా కుంటుపడకుండా తగు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సిం)రేణి సంస్థ ఛైర్మన్ ఎండీ ఎన్. బలరామ్ అన్ని ఏరియాలోని జనరల్ మేనేజర్లను కోరారు.శనివారం ఆయన కొత్తగూడెం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లు, డైరెక్టర్లతో ఉత్పత్తి పై ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ భారీ వర్షాల వల్ల ఓపెన్ కాస్ట్ క్వారీలలో నీరు నిలిచి బొగ్గు ఉత్పత్తికి ఆటంకం ఏర్పడే అవకాశం ఉన్నందువల్ల ముందస్తుగా సంపులలోని నీటిని తొలగించడం కోసం తగినన్ని మోటారు పంపులను సమకూర్చుకొని సంసిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. గనులవారీగా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. రోజుకు కనీసం 2.2 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, 2.4 లక్షల టన్నుల బొగ్గు రవాణా సాధించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సంస్థ డైరెక్టర్ ఈ అండ్ ఎం. డి. సత్యనారాయణ రావు, డైరెక్టర్ ప్రాజెక్ట అండ్ ప్లానింగ్ మరియు పా కె. వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ ఎస్ డి. ఎం సుభాని, డైరెక్టర్ సి పిపి మనోహర్ , జి.ఎం మార్కెటింగ్ ఎన్. వి రాజశేఖర్ రావు లతో పాటు అన్ని ఏరియాలోని జనరల్ మేనేజర్లు, కార్పొరేట్ లోని వివిధ విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# అన్నిపంటల బోనస్ పంటల భీమా పథకం అమలు చేయాలి

**కౌలు రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొప్పోజు సూర్యనారాయణ**



**నవభారత్, ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో మే 17**

కౌలు రైతులు, రైతులు పండించిన అన్ని పంటలకు బోనస్ ఇచ్చి పంటల భీమా పథకాన్ని తక్షణమే అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర కౌవులు రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కొప్పోజ్ సూర్యనారాయణ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను వారు డిమాండ్ చేశారు. శనివారం ఖమ్మంలో జరిగిన కౌవులు రైతుల సమన్వయ సమావేశంలో వారు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి అనేక కష్టనష్టాలను ఎదుర్కొని వ్యవసాయం చేస్తున్న కౌలు రైతులకు గుర్తింపు కార్డు ఇచ్చి పంట రుణాలు అందించి వ్యవసాయ రంగాన్ని కాపాడేందుకు కౌలు రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలని వారు ప్రభుత్వాలకు సూచించారు. గ్రామ గ్రామాన తెలంగాణ రాష్ట్ర కౌలు రైతుల సంఘం బలోపేతం కోసం కౌలు రైతులు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ప్రభుత్వం ఇస్తున్న పంటల బోనస్ వల్ల కౌలు రైతులకు, రైతులకు మేలు జరిగిందని వారు పేర్కొన్నారు. అన్ని పంటలకు బోనస్ ఇవ్వటం వల్ల రైతు, కౌలు రైతులు వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయగలుగుతారని వారు పేర్కొన్నారు. అనేక ప్రైవేట్ కంపెనీలు ప్రభుత్వ అనుమతి లేకుండా నకిలీ విత్తనాలు తీసుకొచ్చి రైతులకు ఆశలు చూపి మోసం చేసేందుకు గ్రామాలలో ఏజెంట్లు ఏర్పాటు చేసుకొని నకిలీ విత్తనాలను అమ్మేందుకు ప్రయత్నం చేస్తున్నారని వారు తెలిపారు. ప్రభుత్వ అనుమతి లేని విత్తనాల కంపెనీలు గ్రామ గ్రామాన ఏజెంట్లను ఏర్పాటు చేసుకొని రైతులు మోసం చేసేందుకు చేసే ప్రయత్నం అరికట్టేందుకు తక్షణమే నకిలీ విత్తనాల దళారులపై ప్రభుత్వం నుండి అన్ని రకాల చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

ఎరువులు విత్తనాలు పచ్చిరొట్ట విత్తనాలు సకాలంలో ప్రభుత్వం నుండి సబ్సిడీ మీద పంటలు పండించే కౌలు రైతులు ఇవ్వాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్, రైతు సంఘం సీనియర్ రాష్ట్ర నాయకులు అడపా రామకోటయ్య, బండారుపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో బీజేపీ ప్రభుత్వ దిష్టి బొమ్మ దగ్ధం.



**నవభారత్,భద్రాచలం మే 17**

నేషనల్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఉదయభాను రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కడి శివచరణ్ రెడ్డి ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం నియోజకవర్గంలో ఎన్డీఏ కూటమి బీహార్ దర్భంగా లో రాహుల్ గాంధీ పర్యటనను అడ్డుకొని రాహుల్ గాంధీ పై కేసు పెట్టి ఎఫ్ఐఆర్ నమోదు చేసిన ఎన్డీఏ ప్రభుత్వానికి నిరసనగా నరేంద్ర మోడీ మరియు నితీష్ కుమార్ దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ బీహార్ దర్బాంగాలో అంబేద్కర్ వసతిగృహంలో దళిత విద్యార్థులను కలవడానికి వెళు న్న రాహుల్ గాంధీని అడుగడుగునా అడ్డుకోవడం మీ చేతగాని తనమని ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ తప్పుడు కేసులు పెట్టి ఎన్డీఏ పాలిత రాష్ట్రాలలో ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కుతున్న బిజెపి ఎన్డిఏ కూటమి ప్రభుత్వాలు అని అన్నారు. రాహుల్ గాంధీ అంటే ఎందుకు మీకు అంత భయం మీరు ఎన్ని కేసులు పెట్టినా ప్రజల పక్షాన నిలబడే ఏకైక నాయకుడు రాహుల్ గాంధీ అని రాహుల్ గాంధీ పై పెట్టిన తప్పుడు కేసులను తక్షణమే కొట్టి వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎడారి ప్రదీప్, జిల్లా జనరల్ సెక్రటరీ సుధీర్ కుమార్, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు చింతిరాల అరుణ్ రాజ్, దుమ్ముగూడెం మండలం అధ్యక్షులు సిద్ది ప్రవీణ్, చర్ల మండల అధ్యక్షులు జితేంద్ర, టౌన్ వైస్ ప్రెసిడెంట్ అనిల్, టౌన్ వైస్ ప్రెసిడెంట్ మణికంఠ, నాగరాజు, సాయి, సాంఘి, గొడుగు సాయి, ఎం బి రాజు, సాయి భార్గవ్, రేవంత్, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.